ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| ఆదివారం, ఏప్రిల్ 5, 2026 | సంపుటి - 22 | సంచిక 188 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

దక్షిణాది రాష్ట్రాలకు

## అన్యాయం జరగదు

- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు.

**తిరువనంతపురం, నినాదం:**

తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004`2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకు ముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది.

▸▸తరువాయి 2లో..

ఇది హిందీని

## రుద్దే కార్యక్రమం

- సిబిఎస్ఈ త్రిభాషా విధానంపై ఆగ్రహం
- తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం

2



మహారాష్ట్రలో

## ఘోర ప్రమాదం

బావిలోకి దూసుకెళ్లిన కారు

ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి



2

# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా..

### రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి

- బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

'భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలి. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలి' బాసర ఆలయ అభివృద్ధిపై సీఎం వ్యాఖ్య

బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

**హైదరాబాద్,ఏప్రిల్4(నినాదం):**

బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని

▸▸తరువాయి 2లో..



రాష్ట్రేతర ఓటర్లకు

## ప్రభుత్వం శుభవార్త

ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది.



డిసిపి సహా

## ముగ్గురి సస్పెన్షన్

- అమిత్ షా పర్యటనలో ఘర్షణ
- సీరియస్‌గా తీసుకున్న ఇసి





## భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

నలుగురు కుట్రదారులు అరెస్ట్

**న్యూఢిల్లీ,ఏప్రిల్4(నినాదం):**

దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ `లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

- రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం
- తీవ్రంగా ఖండించిన హరీష్ రావు



**హైదరాబాద్, నినాదం:**

ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆరఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.

## బీఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహీంపట్నం, క్యాతన్‌పల్లి

- పట్నం చైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక
- క్యాతన్‌పల్లి చైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక
- రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్




**హైదరాబాద్,ఏప్రిల్4(నినాదం):**

రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆరఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. ఇక్కడ ఛైర్మన్‌గా బీఆరఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది.

▸▸తరువాయి 2లో..

ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్

## ఎన్నిక వాయిదా

- చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం
- బీఆరఎస్, బీజేపీ కౌన్సిలర్ల ఆందోళన
- ఎన్నిక సందర్భంగా జోగురామన్న మౌజ్ అరెస్ట్




## గడువు ముగుస్తోంది

ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక



## ఉద్యోగినిపై అత్యాచార ఘటన

తక్షణ చర్యలకు ఆదేశించిన మహిళా కమిషన్

**అమరావతి, నినాదం:** పల్నాడు జిల్లా మాచర్లలో ప్రభుత్వ ఉద్యోగినిపై అత్యాచారం ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ అమానుష ఘటనపై ఏపీ మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత మహిళను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు బాధితురాలిని కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఫోన్‌లో పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు

బీఆరఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్4(నినాదం):**

క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆరఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆరఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.



అమరావతి నిర్మాణంలో

## జాప్యం సహించను

- చకచకా పనులు సాగి తీరాల్సిందే
- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
- నిర్మాణ పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్4(నినాదం):** రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు.

## 28 జిల్లాలతో

కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు

2




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు.

అమరావతిపై తీర్మానం

## శాశ్వతం కాదు

సకాలంలో పూర్తి చేయకపోతే ఆలోచిస్తాం • బొత్స సంచలన వ్యాఖ్యలు

**అమరావతి, నినాదం:**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అమరావతి రాజధాని అంశంపై మరోసారి చర్చనీయాంశంగా మారేలా వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై తీర్మానం చేసినంత మాత్రాన అది శాశ్వతం కాదని, అసలు నిర్మాణం పూర్తి కావడం ద్వారానే రాజధాని స్థిరపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు.

▸▸తరువాయి 2లో..



## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**ముంబై,ఏప్రిల్4(నినాదం):**

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మ□తుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తుండగా వారిని మ□త్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె త్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేనకోడళ్లు మాధురి, శ్రావణి.. ఆశా దర్గుడే మేన కోడలు సమ□ద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మ□తదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మ□తదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మ□తదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

## రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**హైదరాబాద్, (నినాదం):**

ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

తొలిసారి బీజేపీ 'ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్`యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదనీ, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివ□ద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో□ మాదిరిగా అభివ□ద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని స□ష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## 28 జిల్లాలతో కొత్తగా ఏపి మ్యాప్ విడుదల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, క□ష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, క□ష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రక□తి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

## అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు

అమరావతి మాకు ప్రయారిటీ కాదు. అది మాకు శాసన రాజధాని మాత్రమే. అలాంటప్పుడు మేమెందుకు రూ.లక్షా పదివేల కోట్లు ఖర్చు చేస్తాం? అమరావతి పనులు వేగంగా పూర్తి చేయాలి. సీఎం చంద్రబాబు అమరావతిని జాప్యం చేస్తే మేం ఇంకో ఆలోచన చేస్తాం అని బొత్స అన్నారు.రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అమరావతి అంశం చుట్టూనే ప్రభుత్వం, మీడియా తిరుగుతోందని బొత్స విమర్శించారు. ప్రజల అసలు సమస్యలను పక్కన పెట్టి ఒకే అంశంపై ద□ష్టి సారించడం దురద□ష్టకరమని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, మామిడి పండ్లలో కూడా కల్తీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం విషయానికి వస్తే, గతంలో టీడీపీ ప్రభుత్వంలో కేవలం 5 శాతం పనులే పూర్తయ్యాయని బొత్స పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిపోయినా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు అమరావతిపై ఎంత ఖర్చు చేశారు, ఎంత ఫిజికల్‌గా పనులు జరిగాయి, ఎంత మొత్తాన్ని అడ్వాన్స్‌లుగా ఇచ్చారు అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణ వ్యయం మొదట లక్ష 16 వేల కోట్లుగా అంచనా వేయగా, ఇప్పుడు అది రెండు లక్షల కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు.

# ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. బాసర

అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక□ష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.



# బీఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

చైర్మన్‌గా బీఆరఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ చైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆరఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల ద□ష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల పక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరపున సుదర్శన్ రెడ్డి చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరపున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆరఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ□²లుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆరఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆరఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆరఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆరఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆరఎస్`సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక పక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆరఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక పక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆరఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

### ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా

నిర్మల్, నినాదం: ఖానాపూర్ చైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వివాదం నెలకొంది. అధికారులతో ఎమ్మెల్యే, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. దీంతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారన్న దానిపై సందిగ్ధత నెలకొంది. చైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తే క్రమంలో కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అధికారులతో ఎమ్మెల్యే బొజ్జు, కాంగ్రెస్ కౌన్సిలర్లు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలోనే సమావేశం నుంచి ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయారు. మరోవైపు మున్సిపల్ కార్యాలయం ఎదుట భాజపా, బీఆరఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులను ఆయన బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. ఇఇలావుంటే ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి , నియోజకవర్గ బీఆరఎస్ ఇన్‌చార్జి జోగు రామన్నను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఆదిలాబాద్‌లోని మాజీ మంత్రి ఇంటికి వెళ్లిన పోలీసులు హౌస్ అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి హోంశాఖను తన ఆధీనంలో ఉంచుకొని ప్రశ్నించే గొంతులను అక్రమ అరెస్టులు చేయించి జైలుకు పంపడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికను కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దాహంతో బీఆరఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజస్వామికమని మండిపడ్డారు. ఖానాపూర్ నియోజకవర్గ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక బీఆరఎస్‌కు అనుకూలంగా మారడంతో కుట్రా పూరిత చర్యలకు దిగజారడం శోచనీయమని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంగా జరగాల్సిన ఎన్నికలు పోలీసుల పహారా మధ్య వారికి అనుగుణంగా మార్చుకునే కుతంత్రాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యక్రుత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా వి ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో□ పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆరఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. వి అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆరఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## మేడారం పూజారి కుమారుడికి పరామర్శ

**ఘటనకు మంత్రులదే బాధ్యతన్న మధుసూధనాచారి**

వరంగల్ :మేడారం గద్దెల వద్ద గతనెల 25న జరిగిన ప్రమాదానికి మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ బాధ్యత వహించి తమ పదవులకు రాజీనామా చేయాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి , ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. హన్మకొండలో ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సమ్మక్క పూజారి కుమారుడు యువన్‌ను వారు పరామర్శించారు. బాలుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా బాలుడికి తీవ్ర నష్టం జరిగిందని తెలిపారు. మంత్రి సీతక్క వచ్చి పరామర్శించి రూ. 10వేలు చేతిలో పెట్టి వెళ్లి ఇప్పటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. మంత్రులు ఇప్పటివరకు బాలుడిని ఆదుకునేందుకు ముందుకు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. బాలుడికి అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించి, అతడి భవిష్యత్ కోసం కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. బాధితుడి తల్లిదండ్రులకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీరివెంట ఎట్టి జగదీష్, మాజీ జడ్పీటీసీ రామాస హాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్, ఈసం రామ్మూర్తి, మాజీ మదరి రామయ్య, కేయూ బీఆరఎస్వీ నాయకులు కొనుకంటి ప్రశాంత్, తాడ్వాయి మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ నాయుడికి వ్యతిరేకంగా వైసిపి నిరసనలు

**ఆలయాల్లో ప్రత్యేక పూజల నిర్వహణ**

అమరావతి : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నిరసనలు చేపట్టింది. వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్సార్‌సీపీ నేతలు.. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ నిరసనలు చేపట్టారు. బీఆర్ నాయుడు రాసలీలలు వెలుగులోకి వచ్చినా సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోకపోవటంపై వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ బీఆర్ నాయుడిని వెనకేసుకువస్తున్న చంద్రబాబు తీరుపై మండిపడ్డారు. ప్రపంచవ్యాప్త హిందూ భక్తులు, నెటిజన్ల విమర్శలను కూడా చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ మండిపడుతోంది. పులివెందులలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో 101 టెంకాయలు కొట్టి వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలితో టీటీడీ పవిత్రతను దెబ్బతీస్తున్నాడని ఆయనకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ పదవి నుంచి వెంటనే తొలగించి టీటీడీ పవిత్రతను కాపాడాలని వైఎస్సార్‌సీపీ నాయకుల డిమాండ్ చేశారు. ఈ నిరసన మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హల్ గంగాధర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నాయి. అనంతపురంలో వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం నేతలు ఆందోళన నిర్వహించారు. అనంతపురం నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్లకార్డులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ మండిపడ్డారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలోని వెంటేశ్వరస్వామి వారి ఆలయంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించాయి. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మొల్లి అప్పారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు రమణకుమారి, మాజీ మేయర్ హరి వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మాచవరం దాసాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, క□ష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి ద□ష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా క□ష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సవి క్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా `ర్గెట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా వి రు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది వి రే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సవి క్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చ□ర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చ□ర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.

## గడువు ముగుస్తోంది

వాషింగ్టన్, నినాదం: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్`15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది. తమ గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

## డిసిపి సహా ముగ్గురి సస్పెన్షన్

**న్యూఢిల్లీ, నినాదం:**

పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటనలోనే అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొందంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 2న మంత్రి అమిత్ షా బెంగాల్‌లోని భవానిపూర్‌లో పర్యటించారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. అయితే, ఈ రోడ్ షోలో ఘర్షణ వాతావరణం తలెత్తింది. బీజేపీ శ్రేణులు పాల్గొన్న ఈ రోడ్ షోలో టీఎంసీకి చెందిన కొందరు దాడికి పాల్పడ్డారు. దీంతో ఇరుపక్షాల మధ్య దాడి జరిగింది. సాధారణంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొనే కార్యక్రమాలకు కఠిన భద్రత ఉంటుంది. ఇలాంటి దాడులకు అవకాశం ఉండదు. కానీ, భవానిపూర్‌లో మాత్రం హింసాత్మక వాతావరణం ఏర్పడింది. దీంతో ఈ అంశంపై ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని ఈసీ కోరింది. ఈ నివేదిక ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యుల్ని చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. శాంతి భద్రతల్ని కాపాడటంలో వీరు విఫలమయ్యారని ఆరోపించింది.పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో భవానిపూర్ నియోజకవర్గం చాలా కీలకం. ఎందుకంటే ఇక్కడి నుంచి సీఎం మమతా బెనర్జీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి పోటీ చేస్తున్నారు. వీరిలో ఎవరు గెలిచినా సీఎం కావడం ఖాయం. అయితే, మమతను ఓడించాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. అందుకే ఈ నియోజకవర్గంలో ఎన్నికల తతంగా ఆసక్తికరంగా మారింది.



## భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ఎ□`లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

## ఉద్యోగినిపై అత్యాచారం ఘటన

మహిళా కమిషన్, ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని పోలీసు అధికారులను మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ ఆదేశించారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదని కామాంధులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆడవారి జోలికొస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు. బాధితురాలికి అన్ని విధాలా సహాయం అందించాలని సూచించారు. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో బాధిత మహిళ చికిత్స పొందుతున్నారు. కాగా, ఏప్రిల్ 2న సాయంత్రం 4గంటల ప్రాంతంలో పల్నాడు జిల్లా మాచర్లలో నివాసం ఉంటున్న ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఇంటికి వెళ్లాడు నిందితుడు. మంచి నీళ్ల నెపంతో తలుపు తప్పి అనంతరం బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించాడు. సదరు మహిళ నోట్లో బట్టలు కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను కత్తితో గాయపరిచి మర్మాంగాలపైనా రాడ్డుతో దాడి చేశాడు. తీవ్ర రక్త□స్రావంతో బాధితురాలు ఆస్పత్రిలో చేరింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

# నిజామాబాద్ నారాయణ స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు





**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ స్కూల్ ఈ ఛాంప్స్, ఈ కిడ్స్ సెగ్మెంట్ విద్యార్థుల కోసం గ్రాడ్యుయేషన్ వేడుకలు అద్భుతంగా, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఖలీల్ వాడిలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో వేడుకలు శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సందడి మధ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం ప్రారంభం నుంచే చిన్నారుల చిరునవ్వులు, వారి ఆత్మవిశ్వాసం అందరినీ ఆకట్టుకున్నాయి.సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, చిన్న చిన్న ప్రసంగాలు ప్రేక్షకులను అలరించాయి. ప్రతి విద్యార్థి తమ ప్రతిభను చూపిస్తూ వేదికపై మెరిసి, తల్లిదండ్రుల హర్షధ్వానాలు అందుకున్నారు. నారాయణ గ్రూప్‌కు చెందిన పి. రామా దేవి, జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి విద్యార్థులకు తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా ఏజీఎం సూర్యవంశి శివాజీ పటేల్ తన ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల అభివృద్ధిలో పునాది విద్య ఎంతో కీలకమని, ఈ దశలో పొందిన విలువలు వారి భవిష్యత్తును నిర్మిస్తాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు కలలు కనడమే కాకుండా వాటిని సాధించడానికి కృషి చేయాలని ప్రోత్సహిస్తూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పాత్రను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆయన ప్రసంగం సభలో ఉన్న వారందరికీ ప్రేరణనిచ్చింది.గౌరవ అతిథులుగా డిజిఎం డి.వి. రమణా రెడ్డి, హై స్కూల్ ఆర్ డి అశోక్, ఈ ఛాంప్స్ స్వాతి లక్ష్మి, ఈ కిడ్స్ ఆర్ డి హెడ్ సంగీత పాల్గొని విద్యార్థులను అభినందించారు.జెడ్ సీఓలుగా రాకేష్, హై స్కూల్ జెడ్ సీ ఓ అజీమా, ఈ కిడ్స్ జెడ్ సీ ఓ కల్పన కార్యక్రమంలో భాగస్వామ్యమై పిల్లలకు మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసి, వారి సాధనలను ఘనంగా సత్కరించారు. "చిన్న అడుగులు పెద్ద కలలకు దారి తీస్తాయి" అనే భావనను ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ప్రేరణనిచ్చింది. ఈ వేడుకలను ప్రిన్సిపాల్ జి. చందనా, సిబ్బంది సమన్వయంతో అత్యంత విజయవంతంగా నిర్వహించారు.



# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రషీద్

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 4, (నినాదం):** విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్ తెలిపారు. శనివారం నారాయణ పేట 1 బాలుర మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయకాల ప్రార్థనలో పాల్గొని వంటగదిని పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పారిశుద్ధ్యం మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలు బాగా రాయాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం సిబ్బందితో సమావేశమై మాట్లాడారు.

# చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కవితా రెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఆర్మూర్, ఏప్రిల్ 4 ( నినాదం):** జిల్లా ఆరోగ్యం – కుటుంబ సంక్షేమ సంస్థ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వైద్యురాలు కవితా రెడ్డిని శనివారం రోజున నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గున్నాల వెంకటేష్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆరేపల్లి నాగేంద్రబాబు లు మర్యాదపూర్వకంగా వైద్యురాలు కవిత రెడ్డిని కలిసి పూల మొక్కను అందించి, శాల్వాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు గుండాల వెంకటేష్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆరేపల్లి నాగేంద్రబాబులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా ప్రజల ఆరోగ్య సంక్షేమానికి ప్రభుత్వ ఆకాంక్షల మేరకు దృఢ



సంకల్పంతో విధులు నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేస్తూ, ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరుస్తూ, అటు ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు, ఇటు ప్రజలలో మన్ననలు పొందుతూ మరింత ఉన్నత స్థాయి పదవులు అధిరోహించాలని వారు తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు.

# 6న నాగర్ కర్నూల్ లో డైరీ సైన్స్, లైఫ్ సైన్స్ విద్యార్థులకు జాబ్ మేళా

## ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మదన్మోహన్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 4( నినాదం)** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో డైరీ సైన్స్ మరియు బీఎస్సీ లైఫ్ సైన్స్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాను నిర్వహించనున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు.జాబ్ మేళా కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సిరవిన్ బయోలాజికల్ లిమిటెడ్ లయబిలిటీ పార్టనర్షిప్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6వ తేదీ సోమవారం నాడు ఈ జాబ్ డ్రైవ్ నిర్వహించబడుతుందన్నారు.హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ప్రాంతానికి చెందిన ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొననున్నట్లు ఆయన చెప్పారు.ఈ జాబ్ మేళాలో జూనియర్ ఆఫీసర్ (అనిమల్ ఫార్మ్ డెవలప్‌మెంట్), ఎగ్జిక్యూటివ్ (అనిమల్ ఫార్మ్ డెవలప్‌మెంట్) పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయి. డైరీ సైన్స్ మరియు బీఎస్సీ లైఫ్ సైన్స్ డిగ్రీ పూర్తి చేసిన వారు లేదా ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, జిరాక్స్ కాపీలతో ఈనెల 6న సోమవారం ఉదయం 11 గంటలకు హాజరుకావాలని సూచించారు.18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు 9848289763 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజయ్య, ఉమాదేవి,దశరథం, ముజఫర్,నరేష్,రాఘవేందర్,శోభారాణి పాల్గొన్నారు.




# గురులోక్ మాసంధ్ ప్రభు (బావోజీ )ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 4, (నినాదం):**



నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లి లో గత మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ గురు లోక్ మాసంద్ ప్రభు (బావోజి) జాతర బ్రహ్మోత్సవాలకు శనివారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ హాజరయ్యారు. బ్రహ్మోత్సవాల పర్యవేక్షణ అధికారి/ఆర్డీవో రామచందర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ కు గౌరవ పూర్వక స్వాగతం పలికారు. అనంతరం గురు లోక్ మాసంద్ ప్రభును, పక్కనే ఉన్న కాళికా దేవి మాత ను కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు కలెక్టర్ ను ఆర్డీవో ను సన్మానించారు. కాగా జాతర ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం వరకు జాతర ఉత్సవాలు ముగుస్తాయనీ, అధికారులంతా జాతర ముగిసే వరకు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే భక్తులందరూ తిరిగి వారి వారి స్వగ్రామాలకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా వాహన రాకపోకలను సజావుగా కొనసాగించాలని, జాతర ముగిసే వరకు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, డిపివో సుధాకర్ రెడ్డి, డీపీఆర్ వో రషీద్, తహశీల్దార్ జయరాములు, మద్దూరు, కొత్తపల్లి ఎంపీడీవోలు, సీఐ సైదులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 4 (నినాదం)** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) అండగా నిలుస్తుందని అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని ఆలంపూర్, వడ్డేపల్లి, రాజోలి, ఇటిక్యాల, అయిజ, మానవపాడు మరియు ఉండవల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను (రూ. 46,98,500/- నలభై ఆరు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల రూపాయలు). శనివారం కర్నూలు జిల్లా కేంద్రంలోని చల్లా కాంపౌండ్‌లో ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలంపూర్ నియోజకవర్గ పరిధిలోని బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వీఎల్ఓకు గాయాలు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 4 (నినాదం)** కొంకల పశు వైద్య గణాంక అధికారి ( వి ఎల్ ఓ) పి.వర ప్రసాద్ విధులకు వెళుతుండగా రామాపురం రోడ్డు లో ప్రమాదం జరిగి తీవ గాయాలకు గురై ఆసుపత్రి పాలయ్యారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గాలి కుంటూ నివారణ టీకాలు కార్యక్రమం లో హాజరు కావడానికి రామాపురం పోతుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడగా కుడి కాలు విరిగింది. పి వర ప్రసాద్ వి ఎల్ ఓ, ఎఫ్ ఎం డి, వాషినేషన్ క్యాంపు శివ వెళ్తుంటే ప్రమాదవశాత్తు క్రిందపడడం వల్ల మోకాలు విరిగింది. కర్నూల్ యందు ఆపరేషన్ జరిగింది. కోలుకుంటున్నారు . జిల్లా పశు వైద్య అధికారి శివాందస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ యూ ఆర్ రమేష్ పశు వైద్య సిబ్బంది శనివారం పరామర్శించారు. సెలవులు మంజూరు చేస్తామని తెలిపారు.



# మహదేవపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**మధిర, ఏప్రిల్ 4 (నినాదం):** మధిర మండలం మహాదేవపురం గ్రామంలో శనివారం రోజు పి కృష్ణ ప్రసాద్ రామ సీతమ్మ స్మారక పల్లె దవాఖాన (వేదిక) ఉచిత కంటి వైద్య శిబిరం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి.రవిచంద్ర, మహదేవపురం సర్పంచ్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, పి సుభాష్, పి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మహదేవపురం గ్రామ ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఈ వేదిక వద్ద ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కంటి వైద్య పరీక్షలు నిర్వహించబడును కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని వారు కోరారు.



# పేకాట స్థావరంపై 3వ టౌన్ ఎస్సై హరిబాబు దాడి



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం)** నగరంలోని 3వ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో గల పోలీస్ కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో శనివారం పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడి లో పేకాట ఆడుతున్న ఏడుగురుని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.6200 నగదు, 6 సెల్ ఫోన్లను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# నేటి నుండి మీ సేవ సేవలందించేనా...

**ఆర్మూర్, ఏప్రిల్ 4 ( నినాదం):** ఈనెల 3వ తేదీ శుక్రవారం రాత్రి నుండి రెండు రోజుల పాటు మీ సేవలు బంద్ కొనసాగాయి. తెలంగాణ ప్రభుత్వం మీసేవ కేంద్రాల్లో నూతన సాఫ్ట్వేర్ అప్లోడ్ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల్లో శుక్రవారం రాత్రి నుండి అన్ని సేవలు నిలిచిపోయాయి. షెడ్యూల్ మెయిన్టెనెన్స్ కోసం అంటూ తాత్కాలికంగా అంతరాయం ఏర్పడుతుందని మీసేవ నిర్వాహకులు తెలిపారు. మీ సేవలో కొత్త సాఫ్ట్వేర్ అప్డేట్ కావడానికి మూడున్నర గంటల సమయం పట్టనిందనీ మీసేవ నిర్వాహకులు తెలిపారు. శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు సెలవు రోజులు కావడం వల్ల, మీ సేవలు సోమవారం ఉదయం నుంచి అందుబాటులోకి వచ్చి ప్రజలకు సేవ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ అంతరాన్ని గమనించి ప్రజలు సహకరించాలని మీసేవ నిర్వాహకులు ప్రజలకు ముందస్తుగానే సూచించారు. కాగా నూతన సాఫ్ట్వేర్ అప్లోడ్ కారణంగా సరైన సమయానికి సాఫ్ట్వేర్ అప్లోడ్ అయ్యేనా, నూతన సాఫ్ట్వేర్ అప్లోడ్ పై మీ సేవ కేంద్ర నిర్వాహకులకు అవగాహన ఉందా, లేక అవగాహన కల్పించాల్సి ఉందా అని అనుమానాలు తలెత్తుతున్నాయి. ఏది ఏమైనా సోమవారం రోజు నుండి మీసేవ కేంద్రాలు యధావిధిగా ప్రజలకు సేవలు అందించేనా అనుమానాలు కూడా వెలువెత్తుతున్నాయి. సోమవారం నుండి మీసేవ కేంద్రాలు ప్రారంభమైతే లబ్ధిదారుల బాధలు దూరమై అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఒకవేళ సోమవారం నుండి మీసేవ కేంద్రాలు సేవలందిస్తే, ఈ విషయమై సంబంధిత అధికారులు ప్రజలకు పత్రిక ప్రకటనల ద్వారా గాని, గ్రామాలలో మైకుల ద్వారా గాని ప్రచారం చేసి ప్రజలకు తెలియజేయవలసిన అవసరం సంబంధిత అధికారులపై ఉందని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు ప్రజలకు తెలిసేలా అవగాహన, ప్రచారాలు గ్రామాలలో చేపట్టి, ప్రజలకు సహకరించేనా, లేదా చేతులు దులుపుకునేనా అనే అనుమానాలు సంబంధిత అధికారులపై ప్రజలు వ్యక్తం చేస్తున్నారు

# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి దుర్మార్గం

## మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, ఏప్రిల్ 4, (నినాదం):** ప్రతిపక్ష నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని నారాయణ పేట జిల్లా బి.ఆర్.ఎస్.పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడైన కేసీఆర్ కార్యాలయంపై దాడి చేయడం అంటే తెలంగాణ ప్రజల గౌరవంపై దాడి చేసినట్టేనని ఎస్.రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం అత్యంత ఆందోళనకరమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అధికార అహంకారంతో కాంగ్రెస్ నాయకులు హద్దులు దాటుతున్నారని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను భయపెట్టేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఎస్.రాజేందర్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకే రక్షణ లేకపోతే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పోలీసు యంత్రాంగం తక్షణమే స్పందించి దాడికి పాల్పడిన వారిని గుర్తించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి ప్రభుత్వం అండగా నిలిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీపై ఎలాంటి అణచివేతలు చేసినా వెనక్కి తగ్గబోమని, ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ శాసన సభ్యులు ఎస్.రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బిపి, షుగర్ 67వ ప్రత్యేక క్యాంపు

**మధిర, ఏప్రిల్ 4 (నినాదం):** బోనకల్ మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం ప్రతినెల మొదటి ఆదివారం (ఈ నెలలో 5-04-2027) నిర్వహించే బిపి, షుగర్ 67 వ క్యాంపును అమరజీవి కామ్రేడ్ తూము ప్రకాశరావు భవన్లో ఆదివారం నిర్వహిస్తున్నాం. ఈ క్యాంపుకు ప్రముఖ జనరల్ వైద్యులు టి పవన్ కుమార్, ప్రముఖ క్లినికల్ కార్డియాలజిస్ట్ కిరణ్ కుమార్ గుదికొండ, ఎస్ లావణ్య లు వైద్య సేవలు అందించనున్నారు. ఈ క్యాంపులో డయాబెటిక్, కిడ్నీ, శిరం పరీక్షలు, బిపి, ఇతర సాధారణ వ్యాధి పరీక్షలు నిర్వహించి, రూ 100 లకే నెలకు సరిపడా నాణ్యమైన మందులు పంపిణీ చేస్తారన్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ క్యాంపును మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగించుకోగలరని తెలియజేస్తున్నారు. అమరజీవి కామ్రేడ్ తూము




ప్రకాష్ రావు భవన్ (సిపిఐ కార్యాలయం) బోనకల్. సెల్ నెంబర్: 970-482-9911.

# టాస్ వేసి.. బ్యాట్ పట్టిన ఎంపీ..

## గ్రాండ్‌గా మొదలైన గాయత్రి ఛాంపియన్స్ ట్రోఫీ`2026.. యువత ఉత్సాహానికి ప్రగతి మైదానం వేదిక

## గాయత్రి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ పోటీలకు భారీ స్పందన!.. క్రీడలతో ఆరోగ్యం : యువతకు ఎంపీ రవిచంద్ర సందేశం!



**కొత్తగూడెం, ఏప్రిల్ 4 (నినాదం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానం శనివారం క్రీడా సందడితో కళకళలాడింది. గాయత్రి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ--2026 పోటీల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. రాజ్యసభ సభ్యులు, బీఆరఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు స్థానిక యువత అపూర్వ స్వాగతం పలికింది. బాణాసంచా పేలుళ్లు, డప్పుల మోతల మధ్య ఆయనను ఆహ్వానించగా, ప్రగతి మైదానం పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమానికి ముందు ఎంపీ రవిచంద్రతో పాటు స్థానిక నాయకులు అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టాస్




వేసి స్వయంగా బ్యాట్ పట్టి కొన్ని షాట్లు ఆడుతూ పోటీలను ప్రారంభించిన ఎంపీ రవిచంద్ర, క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఆయన బ్యాటింగ్ చేయడం యువతలో మరింత ఉత్సాహాన్ని నింపగా, ప్రేక్షకులు హర్షధ్వానాలతో స్పందించారు. ఈ దృశ్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, క్రీడలు వ్యక్తి జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెరగడమే కాకుండా మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడుతుందని వివరించారు. ముఖ్యంగా యువత క్రీడలను అలవాటు చేసుకోవడం ద్వారా జీవితంలో క్రమశిక్షణ, జట్టు భావన, పోటీ మనస్తత్వం పెంపొందుతాయని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం క్రీడారంగంలో ఉన్న విస్తృత అవకాశాలను ఉపయోగించుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత జట్టు సాధిస్తున్న విజయాలను ప్రస్తావిస్తూ, మన యువతలో కూడా అపార ప్రతిభ ఉందని, సరైన దిశలో ప్రోత్సాహం లభిస్తే ప్రపంచస్థాయిలో రాణించగలరని అన్నారు. ఈ పోటీల నిర్వహణలో భాగంగా పాల్గొనే జట్లను నిర్వాహకులు బి. శ్రీనివాస్, కన్నీలు ఎంపీకి పరిచయం చేశారు. క్రీడాకారులతో ఎంపీ మమేకమై వారిని ప్రోత్సహించడం కార్యక్రమానికి ప్రత్యేకతను తెచ్చింది. ప్రగతి మైదానం యువతతో కిక్కిరిసిపోవడం, ప్రేక్షకుల భారీ హాజరు పోటీలకు ఉన్న ఆదరణను స్పష్టంచేసింది. ఈ కార్యక్రమంలో బీఆరఎస్ నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, బిఆరఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ, కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, మున్నూరుకాపు సంఘం నాయకులు ఆకుల గాంధీ, అలాగే ఇతర ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు మల్హోత్రా సాగర్, కాలేరు సింధూ తపస్వి, బిఆరఎస్ నాయకులు బొమ్మిడి రమాకాంత్, నవతన్, బొమ్మిడి శ్రీకాంత్, ఎన్.కె నగర్ సర్పంచ్ బాదావత్ శ్రీకాంత్, బిఆరఎస్వీ అధ్యక్షులు అనుదీప్, నందతండా సర్పంచ్ బలరాం తదితరులతో పాటు వందలాది మంది యువత, క్రీడాభిమానులు పాల్గొన్నారు. మొత్తంగా, గాయత్రి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ--2026 కొత్తగూడెంలో క్రీడాస్ఫూర్తిని మరింతగా పెంచుతూ యువతకు ప్రేరణగా నిలిచింది. ఈ పోటీలు కేవలం ఆటపోటీలుగా కాకుండా యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించే వేదికగా మారడం విశేషం.

# జోయాలుక్కాస్ పంజాగుట్టలో 'బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో వెలిగిపోనుంది






**హైదరాబాద్, ఏప్రిల్4 (నినాదం) :** ద వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, వారి పంజాగుట్ట షోరూంలో 2026 ఏప్రిల్ 4వ తేదీ నుండి బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షోతో హైదరాబాద్‌ను అబ్బురపరచడానికి సిద్ధంగా ఉన్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ప్రదర్శన డైమండ్ ఆభరణాలలో నైపుణ్యం, సొగసు మరియు వినూత్నతకు మరపురాని వేడుకగా ఉంటుం దని వాగ్దానం చేస్తుంది. ప్రముఖ బ్రైడల్ సెట్ల నుండి రోజు వేస్కునే జ్యువలరీ ఈ ప్రదర్శనలో శాశ్వత సంప్రదా యాన్ని ఆధునిక సౌందర్యంతో మేళవించే ఆభరణాలు ఉన్నాయి. ప్రతి డిజైన్ ఒక కళాఖండం, ఇది ప్రదర్శనలో పరిమిత కాలానికి మాత్రమే అందుబాటులో ఉంటుంది. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ: "బ్రిలియన్స్ డైమండ్ జ్యువెల్లరీ షో అనేది వజ్రాల యొక్క శాశ్వత ఆకర్షణకు మరియు ఆభరణాల రూపకల్పనలో మా పరిపూర్ణత పట్ల మాకున్న అభిరుచికి నిదర్శనం. హైదరాబాద్ మా ప్రయాణంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది, మరియు పండుగ సీజన్‌లో జరిగే ఈ ప్రదర్శన వినియోగదారులకు అందం, వ్యక్తిత్వం అత్యుత్త మ నైపుణ్యాన్ని ప్రతిబింబించే డిజైన్‌లను కనుగొనడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది." ఈ సందర్భంగా, వినియోగదారులు ప్రదర్శన కాలంలో ?1 లక్ష మరియు అంతకంటే ఎక్కువ విలువైన డైమండ్ జ్యువెల్లరీ కొనుగోలుపై ఉచిత బంగారు నాణెం పొందుతారు, ఇది షాపింగ్ అనుభవానికి మరింత మెరుపును జోడిస్తుంది. ఈ బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో పంజాగుట్ట షోరూమ్‌లో మాత్రమే, 2026 ఏప్రిల్ 19 వరకు నిర్వహించబడుతుందని స్టోర్ మేనేజర్ తెలిపారు.

# సందడిగా కళా ప్రదర్శన



**హైదరాబాద్, ఏప్రిల్4 (నినాదం) :** హైదరాబాదు నగరంలో జరుగు తున్న ఇండియన్ ఆర్ట్ ఫెస్టివల్ మూడో ఎడిషన్ కళా ప్రదర్శన సందర్శకుల తాకిడితో కొనసాగింది. ఈరోజు అనేక కళాశాలల విద్యార్థులు, ప్రముఖులు ఈ కళా ప్రదర్శనను తిలకించారు. గత రెండు ఎడిషన్స్ కంటే కూడా మూడో ఎడిషన్ లో యువ కళాకారులు అత్యధికంగా పాల్గొనడంతో సందడి నెలకొన్నది. అనేకమంది తమకు నచ్చిన కళాకృతులను కొనుగోలు చేశారు. జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్లో మొదటిసారి జరుగుతున్న ఈ కళా ప్రదర్శన మునుముందు మరింత ఆకట్టుకొని నగర ప్రజలకు అద్భుతమైన చిత్రాలను కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని సందర్శకులు కళాకారులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. చిత్రకారులు తమ కుంచెలకు సృజనాత్మకతను జోడించి కాన్వాస్పై రంగులద్దిన అనేక చిత్రాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రతి చిత్రం దేనికి అదే ప్రత్యేకత అన్నట్లుగా అబ్బురపరిచే విధంగా రూపుదిదు కున్న పెయింటింగ్స్ ని కొనుగోలు చేశారు. పదివేల రూపాయల నుంచి 20 లక్షల రూపాయల వరకు ఇక్కడ చిత్రాలు కొలువై ఉన్నాయి.

# నాయిని చెరువు సుందరీకరణ పనులు వేగవంతం

పనులను పరిశీలించిన
మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం) :** కేంద్రం నిధులతో జమ్మి కుంట పట్టణంలోని నాయిని చెరువు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి శనివారం మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, సుమారు నాలుగు కోట్ల రూపాయల కేంద్రం నిధులతో జమ్మికుంట నాయిని చెరువును సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మహిళలు బతుకమ్మ పండుగ వేడుకను ఘనంగా నిర్వహించు కుంటారని సద్దుల బతుకమ్మ రోజు నిమజ్జనం కొరకు నాయిని చెరువు దగ్గరకు వస్తారని వారికి ఇబ్బంది లేకుండా చెరువు చుట్టూ రాతి కట్టడం నిర్మిస్తూ మహిళలకు అసౌకర్యం లేకుండా చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా వినాయక నిమజ్జనం కూడా నాయిని చెరువు ప్రాంతంలోనే చేస్తామని అప్పుడు కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట మైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దీనితోపాటు నాయిని చెరువు చుట్టూ కంచె ఏర్పాటు చేసి పచ్చని చెట్లను నాటడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతానికి సుమారు మూడు కోట్ల రూపాయలు నిధులు వెచ్చించడం జరుగుతుందని మిగతా నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పట్టణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వారి సౌకర్యం కోసం ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని చైర్మన్ తెలిపారు. పట్టణంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజల సహకారం అవసరమని పచ్చదనం పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని నాయిని చెరువు ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పట్టణ ప్రజల పాత్ర కీలకమని తెలిపారు. మున్సిపల్ సిబ్బందితో సహకరించి చెరువు ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పొన్నగంటి విష్ణు బిట్ల తిరుపతి ఏఈ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ సార్థి ప్రారంభం

విద్యార్థుల ఆవిష్కరణలకు కొత్త దిశ

**హైదరాబాద్, ఏప్రిల్4 (నినాదం) :** సార్థి కార్యక్రమం అటల్ టింకరింగ్ ల్యాబ్స్ (ATLs) ప్రభావాన్ని పెంచేం దుకు రూపొందించిన ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ కార్యక్రమం ద్వారా సాధారణ ప్రాప్తి నుండి నిరంతర భాగస్వామ్యానికి మార్పు తీసుకువచ్చి, బలమైన ఆవిష్కరణ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యం. ఈ విధానంలో తెలంగాణ లోని అన్ని ATLsను ప్రాంతాల వారీగా క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్‌కు ఒక నోడల్ సంస్థను నియమిస్తా రు. ఈ సంస్థలు విద్యార్థులకు నిరంతర మార్గదర్శకత్వం, ఉపాధ్యాయులకు శిక్షణ, అలాగే ఆవిష్కరణలు మరియు స్టార్టప్‌ల కోసం అవసరమైన మద్దతును అందిస్తాయి.
ఈ క్రమంలో, వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ను తెలంగాణ రాష్ట్రానికి నోడల్ సంస్థగా ఎంపిక చేశారు. సాంకేతిక విద్య, ఆవిష్కరణలు మరియు వ్యాపారాభివృద్ధి రంగాల్లో ఈ సంస్థకు ఉన్న అనుభవంతో, రాష్ట్రంలోని ఋూ పాఠశాలలకు మద్దతు ఇవ్వడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది.



# దివ్యాంగ విద్యార్థులకు తోడ్పాటు అవసరం

మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ
వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ
ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 4(నినాదం) :** మానవ సేవే మాధవసేవ అనే భావంతో, మానసిక మరియు శారీరక వైకల్యాలతో ఉన్న విద్యార్థులకు సేవ చేయడం ద్వారా నిజమైన ఆత్మసంతృప్తి లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ మహాత్మానగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న మేధో దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల 36వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, ఇతర సభ్యులతో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ, జన్యు లోపాల కారణంగా మేధోపరమైన వెనుకబా టుతనం ఉన్న పిల్లల కోసం పాఠశాల స్థాపన ఎంతో దూరదృష్టి గల నిర్ణయమని కొనియాడారు. పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది పిల్లలకు దేవతలతో సమానమని అభివర్ణించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు తెలియ జేస్తూ, తాను కూడా అన్ని విధాలుగా సహకారం అందిస్తా నని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి దృష్టికి ఈ పాఠశాల అంశాన్ని తీసుకెళ్లి, ఆయన సందర్శనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థులు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం సంపాదించడం అభినందనీయమని తెలిపా రు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, 1990లో ప్రారంభమైన ఈ పాఠశాల అభివృద్ధికి దాతలు, ప్రభుత్వ సహకారం కీలకమని చెప్పారు. భవన నిర్మాణం, బస్సు సౌకర్యం వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుతం 127 మంది విద్యార్థులు చదువు కుంటుండగా, అందులో 77 మంది వసతి గృహంలో, 50 మంది దినపాఠశాల విద్యార్థులుగా ఉన్నారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కొవ్వొత్తులు, విస్తరాకులు, సబ్బు తయారీ వంటి ఉపాధి శిక్షణలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, యోగ, వ్యక్తిగత మరియు విద్యా నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఇతర అతిథులు కూడా పాఠశాల సేవలను ప్రశంసిస్తూ, అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ వ్యతిరేక ఉద్యమానికి ఈటెల మద్దతు





**హుజురాబాద్, ఏప్రిల్4(నినాదం):** హుజురాబాద్‌లో ప్రతిపా దిత డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం రోజురోజుకీ ఉధృతమవుతోంది. స్థానిక ప్రజలు, పక్క గ్రామాల వారు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడి తమ ప్రాంత భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఈటల రాజేందర్ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించడం ఉద్యమానికి మరింత బలం చేకూర్చింది. ధర్నా వేదికపై మాట్లాడిన ఆయన, హుజు రాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు అనేది ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ప్రమాదకర నిర్ణయమని తీవ్రంగా విమర్శిం చారు. ఈ ప్రాంతాన్ని విషతుల్యంగా మార్చే ఇటువంటి దుర్మార్గపు ఆలోచనలను ప్రజలు ఏకమై అడ్డుకోవాలని పిలుపుని చ్చారు. "మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనది.. అందుకే మీకు నా పూర్తి మద్దతు," అని స్పష్టం చేశారు. తాను రాజకీయ విమర్శలు చేయడానికి రాలేదని, ప్రజల సమస్యల పట్ల తన బాధ్యతతోనే వచ్చానని ఆయన తెలిపారు. "నాకు యాక్షన్ రాదు... ఉన్నది ఉన్నట్లు మాట్లాడడమే వస్తుంది," అంటూ తన స్పష్టమైన ధోరణిని వెల్లడించారు. సోషల్ మీడియా ద్వారా ప్రచారం కోసం కాకుండా, ప్రజల పక్షాన నిలబడటమే తన లక్ష్యమని చెప్పారు. దేశంలో ఇప్పటికే డంపింగ్ యార్డుల వల్ల ఏర్పడిన సమస్యలను ఉదాహరణగా ప్రస్తావిస్తూ, జవహర్ నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గుర్తు చేశారు. 30 కిలోమీటర్ల పరిధిలో నివసించే ప్రజలు అనేక రకాల వ్యాధులతో బాధపడుతున్నార ని, అటువంటి పరిస్థితులు హుజురాబాద్‌లో కూడా పునరా వృతం కాకూడదని హెచ్చరిం చారు. ఎంపీగా ఎన్నికైన తర్వాత కూడా డంపింగ్ యార్డుల సమస్యపై పలుమార్లు ఉద్యమాలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం వెంటనే స్పందించి, హుజురాబాద్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఉద్యమం కేవలం ఒక ప్రాంతానికి మాత్రమే సంబంధించినది కాకుండా, భవిష్యత్ తరాల ఆరోగ్యం, జీవన ప్రమాణాల కోసం జరుగు తున్న పోరాటమని స్పష్టమవుతోంది. ప్రజలు ఐక్యంగా నిలబడితే ఏ నిర్ణయాన్నైనా మార్చగలరనే నమ్మకంతో హుజురాబాద్ ప్రజలు తమ ఉద్యమాన్ని మరింత బలంగా కొనసాగిస్తున్నారు.

# ప్రజల ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యం

బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం) :** జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి లోని కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మధురానగర్ లో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కాలనీలో పాదయాత్ర నిర్వహించి స్థానిక సమస్యలు తెలుసుకొని సమస్యల పరిష్కా రానికి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణం - మరమ్మత్తులు, పారిశుద్ధ నిర్వాహణ, దోమల బెడద, వీధి దీపాల మరమ్మతులు, మంజీరా నీటి ప్రెజర్, స్మశాన వాటికల అభివృద్ధి, సీనియర్ సిటి జన్స్ డే కేర్ సెంటర్ల నిర్వహణ, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల ఏర్పాటు, చెరువుల సుందరీకరణ వంటి మౌలిక వసతుల కల్పనపై సమీప కాలనీల వాసులు వారి సమస్యలను విన్నవించారు. అనంతరం



ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనతో పాటు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించ డమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపా యల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచా మని, రానున్న రోజుల్లో కూడా మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామ పంచా యతీ నుంచి కార్పొరేషన్, నేడు జిహెచ్ ఎంసి విలీనం వరకు నిజాంపేట్ కార్పొరే షన్ ఎంతో అభివృద్ధి చెందింద న్నారు. పెరుగుతున్న జనాభా, పట్టణీకర ణకు అనుగుణంగా మౌలిక వసతులను అభి వృద్ధిపరిచి ప్రజలకు ఎటువంటి అసౌక ర్యం కలవకుండా చూడాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్య క్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ సాబేర్ అలీ, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్ కుమార్, ఎస్.డబ్ల్యూ.ఎం శరన్ తేజ, నిజాంపేట్ సర్కిల్ కు చెందిన వివిధ విభాగాల అధికారులు స్థానిక కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్‌పై జేఏసీ ఏర్పాటు చేయండి

సమస్య పరిష్కారానికి మాత్రమే ప్రాధాన్యత ఇద్దాం
రాజకీయాలంటే ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్



**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం):** హుజూరాబాద్ పట్టణ పరిధిలోని సిర్సపల్లి శివారులో నిర్మించ తలపెట్టిన డంప్ యార్డ్ ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని ఈ విషయమై అన్ని వర్గాలు కలిసి జేఏసీగా ఏర్పాటు కావాలని హుజురాబాద్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ సూచించారు. శనివారం ఆయన వేస్ట్ టు ఎనర్జీ డంపింగ్ యార్డ్ ప్రతిపా దనను వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్న వేదిక వద్దకు వెళ్లి వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడు తూ వేస్ట్ టు ఎనర్జీ యార్డుతో జనాలతో పాటు, వాటి వ్యర్థాల వల్ల పంట పొలాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. జనావాసాల మధ్య కాకుండా వేరేచోటుకి మార్పిడికి కట్టుబడి ఉన్నామని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు వ్యతిరేకమైన పని చేయదని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాకు ప్రస్తుతం కలెక్టర్ కొత్తగా వచ్చారని, వారి దృష్టికి ఈ విషయం తీసుకెళ్లామని, అన్ని పార్టీలతోపాటు అన్ని వర్గాల వారిని కలుపుకుని జేఏసీగా ఏర్పాటు చేసుకుని, సమగ్ర నివేదిక తయారు చేసుకుని ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. మంత్రులతో పాటు అవసరమైతే సీఎం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ ప్రాంత బిడ్డగా కట్టుబడి ఉన్నామని, డంపింగ్ యార్డ్ విషయమై జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులకు ఈ విషయం చెప్పామని వేరే చోటుకు మార్చడానికి కృషి చేస్తానని ప్రణవ్ మరోమారు స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వలలో చిక్కుకోవద్దని, సమస్య పరిష్కారమే ధ్యేయంగా అందరం కలిసి ముందుకు వెళ్దామని నాయకులందరికీ ప్రణవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేదార్ నాథ్ యాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి



**సిద్దిపేట, ఏప్రిల్4 (నినాదం):** సిద్దిపేట అన్నదాన కార్యక్రమం గొప్పతనం ఎల్లలు దాటేలా చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. శనివారం రోజున సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేదార్ నాథ్ అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో కేదార్ నాథ్ లో అన్నదానం కార్యక్రమం చెపట్టే యాత్ర, అక్కడి కి పంపే ఆహార పదార్థాల వాహన ప్రారంభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావిస్తూ కేదార్ నాథ్ కు వచ్చే భక్తులకు మీరు చేసే అన్న దానం గొప్ప సేవా కార్యక్రమం అన్నారు. ఎముకలు కొరికే చలిని సైతం లెక్క చేయకుండా మంచు కొండల్లో మీరు చేస్తున్న సేవ ప్రశంస నీయమ న్నారు. ఇది ఎప్పు డు కొనసాగాలని ఆకాంక్షించారు. యాత్రికులకు అన్నదాన సేవలు అందించ డానికి ఈ సంవత్సరం ఏప్రిల్ 22 నుండి ప్రారంభమయ్యే కేదార్నాథ్ యాత్ర యాత్రికులకు అన్నప్రసాదం అందించడా నికి ఈ నెల 14వ తేదీన సాయంత్రం 4 గంటలకు స్థానిక శ్రీ శరబేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణములో ఆహార పదార్థాల వాహనాన్ని ప్రారంబిస్తామని అన్నారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు చీకోటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి అయిత రత్నాకర్, కోశాధికారి గోపిశెట్టి శరబయ్య, పీఆర్ఓ డా. మాంకాల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, సభ్యులు కాచం కాశినాథ్, కొమరవెల్లి బుచ్చయ్య, గంప శ్రీనివాస్, గుబ్బ లింగమూర్తి, చొల్లేటి నాగభూషణం, చీకోటి చంద్రశేఖర్, కొండూరు శ్రీనివాస్, బెజుగామ సత్యం, రాచకొండ అశోక్, అయిత ప్రభాకర్, గట్టు తిరుపతి కిషోర్, గట్టు భాస్కర్, ఉప్పలంచ శ్రీనివాస్, కుంచం కాశినాథ్, కే విజయ భాస్కర్, రాజూరి వెంకటేశం, తుమ్మల శ్రీనివాస్, చింత రాజేంద్రప్రసాద్, గందె ఈశ్వర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రామా,ఎమర్జెన్సీ మెడిసిన్‌పై జాతీయ సదస్సును ప్రారంభించిన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4( నినాదం):** హైదరాబాద్‌లోని మెడికవర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమర్జెన్సీ అండ్ ట్రామా సైన్సెస్ ఆధ్వర్యంలో ట్రామా, ఎమర్జెన్సీ మెడిసిన్‌పై జాతీయ స్థాయి సదస్సు ను శనివారం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ప్రారంభించారు. ఈ సదస్సులో దేశ, విదేశాల నుంచి విచ్చేసిన ఎమర్జెన్సీ వైద్య నిపుణులు, ట్రామా స్పెషలిస్టులు, విపత్తు నిర్వహణ నిపుణులు పాల్గొని, ప్రమాదాల సమయంలో అత్యవసర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించే విధానాలపై లోతైన చర్చలు జరిపారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటగా పరిగణించే "గోల్డెన్ అవర్"లో తీసుకోవాల్సిన చర్యల ప్రాధాన్యంపై విశేషంగా చర్చించారు. అంతర్జాతీయ నిపుణులు ఇటీవల జరిగిన ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు వంటి యుద్ధ పరిస్థితుల్లో అత్యవసర వైద్య సేవల నిర్వహణపై తమ అనుభవాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఇరాన్ వైద్యులు యుద్ధ సమయంలో ఎలా స్పందిస్తున్నారో వివరించారు. భారీ ఒత్తిడి పరిస్థితుల్లో కూడా, వారు ఫీల్డ్ హాస్పిటల్స్, మొబైల్ ఎమర్జెన్సీ యూనిట్స్ వేగవంతమైన ట్రయాజ్ విధానాల ద్వారా గాయపడిన వారికి తక్షణ చికిత్స అందిస్తున్నారని తెలిపారు. అలాగే పరిమిత వనరులతో పనిచేస్తూ, సమన్వయంతో అత్యవసర సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గవర్నర్ మాట్లాడుతూ అత్యవసర వైద్య వ్యవస్థ అవసరాన్ని ప్రస్తావిస్తూ, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన వైద్య సేవలను అందించ వచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అత్యవసర వైద్య సేవల ప్రమాణాలపై రూపొందించిన ప్రత్యేక గ్రంథాన్ని విడుదల చేయగా, ట్రామా కేర్ అభివృద్ధికి సంబంధించిన ఒక కీలక ప్రకటనను కూడా ఆమోదించారు. మెడికవర్ ప్రతినిధులు ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ నయన్ శ్రీరాముల మాట్లాడుతూ, ట్రామా కేర్‌లో సాంకేతికతతో పాటు సమయపాలన, సమన్వయం శాస్త్రీయ విధానాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆధునిక పరికరాలు ఉన్నప్పటికీ, సమన్వయంతో పనిచేసే వైద్య బృందం ద్వారానే ప్రాణాలను సమర్థవంతంగా రక్షించగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ ఛైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. అనిల్ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఏ. శరత్ రెడ్డి, శ్రీ హరికృష్ణ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో పార్కులో క్లీనింగ్ కార్యక్రమం

హాజరైన సైబరాబాద్ మున్సిపల్
కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 30వ రోజు సందర్భంగా సైబరాబద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని జీడిమెట్ల సర్కల్ ల్లో ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా క్లీనింగ్ పార్క్ పార్కులను శుభ్రపరచడం, నిర్వహణ కోసం పార్కులను గుర్తించారు. అందులో భాగంగా శనివారం డాక్టర్ జి. శ్రీజన, ఐఏఎస్ కమిషనర్ , సైబరాబద్ మున్సిపల్ కార్పొరేషన్ మీనాక్షి ఎస్టేట్ కాలనీ పార్క్ ను సందర్శించారు. పార్క్ లో ప్రజలతో ముఖాముఖీ మాట్లాడారు. ఈ కార్యక్రమం శ్రీ. డి శంకర్ సింగ్ డెప్యూటీ కమిషనర్, జీడిమెట్ల సర్కిల్-55, మహేందర్ , యు బి డి మేనేజర్, ఖాసిఫ్ హుస్సేన్ , డిప్యూటీ ఈ ఈ ఎస్ డబ్ల్యూ ఎం, సాయి లికిత, ఏ ఈ ఎస్ డబ్ల్యూ ఎం, జిలానీ పాషా, జవాన్ హాజరైనారు.





# బంగాళాదుంప తొక్కలను పారేస్తున్నారా?



బంగాళాదుంప తొక్కలు కేవలం వ్యర్థం కాదు, ఇవి విటమిన్ సి, బి-కాంప్లెక్స్, ఐరన్, కాల్షియం, పొటాషియంలకు నిలయాలు. బంగాళాదుంప తొక్కల్లో పొటాషియం అధికంగా ఉంటుంది.ఇది రక్తనాళాల్లో ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. తద్వారా హార్ట్ ఎటాక్ వంటి గుండె సంబంధిత సమస్యల ముప్పు తగ్గుతుంది. ఎముకలను బలోపేతం చేయడానికి కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి. వాటిలో కాల్షియం, ఎముక సాంద్రతను పెంచే అనేక ఖనిజాలు ఉంటాయి. వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడకుండా నిరోధించడానికి, తొక్కలను తినడం లేదా తగిన విధంగా ఉపయోగించడం ఒక సహజ నివారణగా పనిచేస్తుంది.

**బరువు తగ్గడం:**
మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తుంటే, బంగాళాదుంప తొక్కలు సహాయపడతాయి. ఇందులో ఉండే పీచు పదార్థం (ఖీఱఎవతీ) మెటబాలిజంను వేగవంతం చేస్తుంది. ఇది తిన్న తర్వాత కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీనివల్ల అతిగా తినడం తగ్గి బరువు సులభంగా తగ్గుతారు. బంగాళాదుంప తొక్కలలోని ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లుగా ఉంచడంలో సహాయపడుతుంది. తద్వారా ఆకలి బాధలను నివారించి, అధిక కేలరీల తీసుకోవడాన్ని అరికడుతుంది. ఇది మీ బరువును సులభంగా అదుపులో ఉంచుకోవడానికి సహాయపడుతుంది.

**చర్మ సౌందర్యం:**



బంగాళాదుంప తొక్కలు చర్మ సమస్యలకు ఒక అద్భుతమైన సహజ నివారణ. వాటిని ముఖానికి రుద్దడం వల్ల మొటిమలు, మచ్చలు, ఇతర చర్మపు మచ్చల నుండి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ట్యాన్ లేదా నల్లని మచ్చలు ఉన్నచోట బంగాళాదుంప తొక్కలతో రుద్దడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ముడతలను తగ్గించి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. తొక్కలోని యాంటీ బాక్టీరియల్ గుణాలు చర్మాన్ని లోతుగా శుభ్రపరిచి, సహజమైన మెరుపును అందిస్తాయి. ఇది ముడతలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

**తెల్ల జుట్టుకు చెక్:**
బంగాళాదుంప తొక్కలు జుట్టుకు ఒక వరం. వాటి రసాన్ని క్రమం తప్పకుండా తలకు పట్టించడం వల్ల జుట్టు రాలడం తగ్గి, కుదుళ్లు బలపడతాయి. ఇది జుట్టుకు సహజమైన మెరుపును కూడా ఇస్తుంది. అన్నింటికన్నా ముఖ్యంగా, మీ జుట్టు చిన్న వయసులోనే నెరసిపోతుంటే, తొక్కలను మరిగించి మరిగించిన నీటితో తలస్నానం చేయడం వల్ల అది క్రమంగా సహజంగా నల్లబడుతుంది. బంగాళాదుంప తొక్కలను నీటిలో మరిగించి, ఆ నీటితో జుట్టును కడగడం వల్ల జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. ఇది జుట్టు కుదుళ్లను కూడా దృఢపరుస్తుంది.

**క్యాన్సర్ నిరోధక గుణాలు:**
బంగాళాదుంప తొక్కలు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని కూడా నమ్ముతారు. వాటిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేసే ఫైటోకెమికల్స్, క్లోరోజెనిక్ యాసిడ్ పుష్కలంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి, క్యాన్సర్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫైటోకెమికల్స్ శరీరంలోని ఫ్రీ రాడికల్స్ నుండి కణాలను రక్షిస్తాయి. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా నిరోధించడంలో సహాయపడుతుంది.

**ఎలా ఉపయోగించాలి?:**
బంగాళాదుంపలను వండే ముందు ఉప్పు నీటితో శుభ్రంగా కడగాలి. తొక్కతో సహా కూరలు వండుకోవడం లేదా తొక్కలను ఓవెన్‌లో కాల్చి స్నాక్స్‌లా తీసుకోవడం వల్ల అందులోని విటమిన్లు వృథా కాకుండా ఉంటాయి. ప్రకృతి ప్రసాదించిన ప్రతి వస్తువులోనూ ఏదో ఒక గుణం ఉంటుంది. ఇకపై బంగాళాదుంప తొక్కలను

## కేవలం 15 రోజులు ఇలా చేస్తే షుగర్ మాయం..!

ఆధునిక వైద్య విజ్ఞానం ప్రకారం, టైప్ 2 షుగర్ వ్యాధికి ప్రధాన కారణం ప్యాంక్రియాస్ లోపం కాదని, కేవలం 10-15% మాత్రమే. మిగిలిన 85-90% షుగర్‌కు కారణం శరీరంలో పేరుకుపోయిన అనవసర పదార్థాలు అని, ఇవి కణాలలో పేరుకుపోయి ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు దారితీస్తాయని తెలిపారు. ఈ ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను ఆహార నియమాల ద్వారా సరిదిద్దవచ్చని తెలుపుతున్నారు. షుగర్ అనేది భయంకరమైన భూతం కాదని, మనకుటుంబాలకే దానిని మన తెలుగు గడ్డ మీద నుంచి తరిమేయగలిగే సామర్థ్యం ఉందని తెలుపుతున్నారు వైద్యులు.

**నీటి చికిత్స:** నీటిని సరైన పద్ధతిలో, సరైన సమయంలో తాగడం షుగర్ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. ఉదయం నిద్రలేవగానే: రెండు గ్లాసుల నీళ్లు , ఒక గంట తర్వాత: మళ్ళీ రెండు గ్లాసుల నీళ్లు, భోజనానికి అరగంట ముందు: రెండు గ్లాసుల నీళ్లు, భోజనం తర్వాత ఒకటిన్నర గంట విరామం తీసుకుని: సాయంత్రం వరకు ప్రతి గంటకు ఒక గ్లాసు నీళ్లు, సాయంత్రం 5:30 గంటలకు: మరొకసారి రెండు గ్లాసుల నీళ్లుఈ పద్ధతిలో నీళ్లు తాగడం ద్వారా షుగర్ స్థాయిలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ప్రణాళిక సూచిస్తుంది.



**ఉదయం అల్పాహారం:**



మొలకలు తీసుకోవడం ఉత్తమం. మొలకలు తినడానికి అరగంట ముందు: ఒక గ్లాసు పుదీనా, కొత్తిమీర, తులసి ఆకు జ్యూస్‌లో అర చెంచా లేదా ఒక చెంచా తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. పుదీనా, కొత్తిమీర ఎక్కువగా, తులసి తక్కువగా ఉండాలి. ఇది ప్రకృతి సిద్ధమైన ఔషధం లాంటిదని పేర్కొనబడింది. మొలకలు సాధ్యం కాకపోతే, నూనెలో వేయించని ఇంటి టిఫిన్లు (ఇడ్లీ వంటివి) చేసుకోవచ్చు.

**మధ్యాహ్న భోజనం:**
50% కూర, 50% అన్నం నిష్పత్తిని పాటించాలి. అంటే, 100 గ్రాముల అన్నం తింటే 100 గ్రాముల కూర తీసుకోవాలి. ఆకుకూరలు లేదా మీకు నచ్చిన కూరగాయలను ఎంపిక చేసుకోవచ్చు. ఉప్పు, కారం, నూనె వినియోగాన్ని ప్రస్తుత వాడకంలో సగానికి తగ్గించాలి. మాంసాహారం, వేపుడు కూరలు, నిల్వ పచ్చళ్లకు దూరంగా ఉండాలి.

**సాయంత్రం పానీయం:**
సాయంత్రం 4:30 గంటలకు: ఒక గ్లాసు మునగాకు, కరివేపాకు జ్యూస్ తాగాలి.రాత్రి భోజనం: రాత్రిపూట కేవలం పండ్లను మాత్రమే తీసుకోవాలి. జామ, బొప్పాయి, పుచ్చకాయ, కీరదోస, కర్బూజా వంటి నీటి శాతం, పీచు పదార్థం ఎక్కువగా ఉండే పండ్లను ఎంపిక చేసుకోవాలి. షుగర్ ఉన్నవారు పండ్లు తినకూడదనే అపోహను తొలగించి, పొట్ట నిండా పండ్లు తినడం వల్ల షుగర్ తగ్గడమే తప్ప పెరిగే అవకాశం లేదని తెలుపుతున్నారు.



# విటమిన్ సి వినియోగం... పలు విధ ప్రయోజనకరం

**ప్రతీ ఏటా ఏప్రిల్ 4న జాతీయ విటమిన్ సి దినోత్సవం జరుపుకుంటారు. ఈ దినోత్సవం ఆరోగ్యానికి విటమిన్ సి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియ జేయడం, దాని ఆరోగ్య ప్రయోజనాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఏర్పాటైంది. విటమిన్ సి అనేది శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం, ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.**

విటమిన్ సి, లేదా ఆస్కార్బిక్ ఆమ్లం, ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మరియు అనేక శారీరక ప్రక్రియలకు అవసరమైన పోషకం. శరీరం దీనిని స్వంతంగా ఉత్పత్తి చేయలేదు కాబట్టి, మనం తీసుకునే ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని పొందాలి.

విటమిన్ సి యొక్క విస్తృత ప్రయోజనాలలో... రోగనిరోధక శక్తిని పెంచడం ద్వారా విటమిన్ సి తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వాటి పనితీరును కూడా మెరుగు పరుస్తుంది. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయ పడతాయి. అంతే కాకుండా, విటమిన్ సి యాంటీబాడీల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లను గుర్తించి నాశనం చేస్తాయి.

కాలాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. కాలాజెన్ అనేది చర్మం, ఎముకలు, కండరాలు, రక్త నాళాలు, ఇతర కణ జాలాలను కలిపి ఉంచే ఒక ప్రోటీన్. గాయాలు త్వరగా మానడానికి మరియు కొత్త కణజాలం ఏర్పడటానికి ఇది చాలా అవసరం. విటమిన్ సి రక్తపోటును తగ్గించడంలో సహాయ పడుతుంది. రక్త నాళాల పనితీరును మెరుగు పరుస్తుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా కొంత పాత్ర పోషిస్తుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ కావడం వల్ల, ఇది శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. ఈ ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణ మవుతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని సూచిస్తున్నాయి.

విటమిన్ సి మెదడు పనితీరుకు కూడా అవసరం. ఇది న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితి, అభిజ్ఞా పనితీరును ప్రభావితం చేస్తాయి. కొన్ని




పరిశోధనలు విటమిన్ సి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగు పరిచడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి.

వయస్సు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యల్లో మచ్చల క్షీణత ఒకటి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి, ఈ సమస్యను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో సహాయ పడుతుంది.

కొన్ని అధ్యయనాలు విటమిన్ సి ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలలో. ఇది శ్వాస నాళాల్లోని వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది.

విటమిన్ సి లోపం వల్ల స్కర్వీ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, స్వల్పకాలిక లోపం కూడా అలసట, బలహీనత, చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆహారంలో తగినంత విటమిన్ సి లేకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, దీని వలన తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది.

విటమిన్ సి పుష్కలంగా లభించే ఆహారాలు చాలా ఉన్నాయి. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు, బత్తాయి, బెర్రీలు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీలు, బ్రోకలీ, క్యాప్సికం (ముఖ్యంగా ఎరుపు మరియు పసుపు), బంగాళా దుంపలు, టమోటాలు, పాలకూర, క్యాబేజీ, కివి, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ.

విటమిన్ సి నీటిలో కరిగే విటమిన్ కాబట్టి, వంట చేసేటప్పుడు కొంత మొత్తం కోల్పోయే అవకాశం ఉంది. అందువల్ల, పండ్లను మరియు కూరగాయలను పచ్చిగా తినడం లేదా తక్కువ నీటిలో తక్కువ సమయం ఉడికించడం మంచిది.

జాతీయ విటమిన్ సి దినోత్సవం మన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి కణజాల మరమ్మత్తు వరకు అనేక కీలకమైన విధులను నిర్వహిస్తుంది. మన ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను చేర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన మరియు శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ రోజున, విటమిన్ సి ప్రయోజనాలను గుర్తించి, మన రోజువారీ ఆహారంలో దానిని చేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.

# ముగిసిన ఫార్మెక్సిల్ చింతన్ శివిర్ సదస్సు

## ఫార్మాస్యూటికల్ నాణ్యత, విశ్వసనీయతలో ప్రపంచ ప్రమాణంగా నిలవడమే భారతదేశ లక్ష్యం

**హైదరాబాద్, (నినాదం):** భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో, ఫార్మాస్యూటికల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్), ఫార్మాస్యూటికల్ రంగంపై నిర్వహించిన చింతన్ శివిర్ నేడు హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. చండీగఢ్ , అహ్మదాబాద్‌లలో విజయవంతంగా జరిగిన చర్చల పరంపరకు కొనసాగింపుగా ఈ కార్యక్రమం జరిగింది. కేంద్ర వాణిజ్య , పరిశ్రమల విభాగపు వాణిజ్య కార్యదర్శి శ్రీ రాజేష్ అగర్వాల్, ఐఏఎస్ అధ్యక్షతన ప్రారంభ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ నిరంతర విధానపరమైన మద్దతు, నియంత్రణల సమన్వయం, డిజిటల్ పరివర్తన ద్వారా ప్రపంచ ఫార్మాస్యూటికల్ ఎగుమతులలో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేయ డానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న, భౌగోళికంగా చైతన్యవంతమైన ప్రపంచ వాతావరణంలో ప్రభుత్వంతో సహకారాన్ని పెంపొందించుకోవడం, సరఫరా చైన్ పై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకోవడం ద్వారా భారతదేశ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ తన ప్రపంచ నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవడానికి ఒక ప్రత్యేకమైన స్థానంలో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశం తన జెనరిక్ వారసత్వాన్ని అధిగమిస్తున్న తరుణంలో, ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణల తదుపరి దశకు నాయకత్వం వహించడానికి, తద్వారా పటిష్టమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న, ప్రపంచవ్యాప్తంగా ప్రభావవంతమైన ఆరోగ్య సంరక్షణ శక్తిగా తన పాత్రను బలోపేతం చేసుకోవడానికి ఒక గణనీయమైన అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. భారతదేశ ప్రగతి పథం, దీర్ఘకాలిక జాతీయ ప్రాధాన్యతలపై చర్చించడానికి మన గౌరవనీయ ప్రధానమంత్రి సంప్రదాయబద్ధంగా చింతన్ శిబిరాలను నిర్వహిస్తున్నారని చెబుతూ, ఆ స్ఫూర్తితోనే తాము భారతదేశ వృద్ధిని ముందుకు నడిపిం చడంలో ఔషధ రంగం పోషిస్తున్న కీలక పాత్రను గుర్తించి ఈ సదస్సు చేశామన్నారు. "సరఫరా చైన్‌లో ఒత్తిడి, భౌగోళిక రాజకీయ అవాంతరాలు వంటి ప్రస్తుత సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశ ఎగుమతి రంగం సానుకూల వృద్ధి ధోరణులతో




పటిష్టంగా నిలబడింది"ని ఫార్మెక్సిల్ ఛైర్మన్ శ్రీ నమిత్ జోషి చెప్పారు. ఈ చింతన్ శివిర్ తాము దృష్టి కేంద్రీకరించిన, ముందుచూపుతో కూడిన సంభాషణలకు ఒక వేదికను అందించిందన్న ఆయన, ఇక్కడ తాము రాబోయే సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికపై చర్చించామని వెల్లడించారు."భారత ఫార్మాస్యూటికల్ ఎగుమతులు ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి నాటికి దాదాపు 28.29 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి, గత ఏడాదితో పోలిస్తే 5.6% వృద్ధిని నమోదు చేశాయి. సుమారు 60 బిలియన్ డాలర్ల విలువైన ఈ రంగం, 2030 నాటికి 130 బిలియన్ డాలర్లకు చేరుకుంటుం దని అంచనా. అంతర్జాతీయంగా సవాళ్లు ఉన్నప్పటికీ, ఫార్మాస్యూటికల్ ఎగుమతులు బలమైన వృద్ధిని కొనసాగించాయి" అని ఫార్మెక్సిల్ డైరెక్టర్ జనరల్ శ్రీ రాజా భాను అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉన్న కీలక రంగాలపై ప్రత్యేక సెషన్‌లు కూడా జరిగాయి. వీటిలో 'ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ వ్యవహారాలలో ప్రపంచ సామరస్యంపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ పరివర్తన ప్రభావం' అనే అంశంపై సెషన్ జరిగింది. ఈ సెషన్లలో ఏఐ, డిజిటల్ సాధనాలు నియంత్రణ ప్రక్రియలను ఎలా క్రమబద్ధీకరించ గలవు, నిబం ధనల ఆచరణను ఎలా పెంచగలవు, భారతదేశం విస్తృత మార్కెట్ ప్రవేశానికి ఎలా మద్దతు ఇవ్వగలవు అనే విషయాలను పరిశ్రమ నిపుణులు అన్వేషించారు. ప్రపంచ మార్కెట్ల కోసం ఎంఎస్‌ఎంఈలకు సాధికారత కల్పించడంలో ఎగుమతి ప్రోత్సాహక మిషన్ పాత్ర, ఫార్మా ఎగుమతులను పెంచడానికి భారతదేశం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల సమర్థవంతమైన వినియోగం, విదేశీ మార్కెట్లను అన్వేషించడానికి ట్రేడ్ కనెక్ట్ ఇ-ప్లాట్‌ఫారమ్ ప్రాముఖ్యత వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయి. ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాల గొప్ప వారసత్వంతో భారతదేశ మొత్తం ఫార్మాస్యూటికల్ ఉత్పత్తి, ఎగుమతులలో గణనీయమైన వాటాను హైదరాబాద్ నగరం కలిగి ఉంది. ఈ నగరం యొక్క పటిష్టమైన నియంత్రణ వ్యవస్థలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, వ్యూహాత్మక ప్రాంతం కావటం వంటి అంశాలు బల్క్ డ్రగ్స్, బయోసిమిలార్స్ జెనరిక్స్ రంగాలలో ఔషధాల తయారీలో ప్రపంచ అగ్రగామిగా ఎదిగేందుకు దోహదపడ్డాయి. భారతదేశ ఫార్మాస్యూటికల్ ఎగుమతి వ్యూహాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా, హైదరాబాద్ చింతన్ శివిర్‌లో నియం త్రణ సంస్థల సీనియర్ ప్రతినిధులు, పరిశ్రమ నాయకులు , మార్కెట్ నిపు ణులతో ఆసక్తికరమైన చర్చలు కూడా జరిగాయి. ఈ సమావేశాలు భారతదేశ నియంత్రణ వ్యవస్థలను నిరంతరం ఆధునీకరించడం, విధానపరమైన అవరోధాలను తగ్గించడం, అభివృద్ధి చెందుతున్న ప్రపంచ మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఆవిష్కరణలను బలోపేతం చేయడం యొక్క ఆవశ్యకతను నొక్కి చెప్పాయి. భారతదేశం యొక్క ప్రతిష్ఠాత్మక ఎగుమతి వృద్ధి లక్ష్యాలను సాధించడానికి ప్రభుత్వం పరిశ్రమల మధ్య నిరంతర సహకారం కీలకం అని ఫార్మాస్యూటికల్ రంగంలోని భాగస్వాములందరూ అంగీకరించడంతో హైదరాబాద్‌లో జరిగిన చింతన్ శివిర్ విజయవంతంగా ముగిసింది.

## వార్ ఎఫెక్ట్
# ఆరునెలల గరిష్ఠస్థాయికి ఆహార ధరలు

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం అంతర్జాతీయ ఆహార మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చమురు ధరల పెరుగుదల, ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను ఒత్తిళ్లకు గురిచేస్తున్నాయి. ఈ ప్రభావంతో అంతర్జాతీయ ఆహార ధరల సూచీ ఆరునెలల గరిష్ఠ స్థాయికి చేరింది. దీనిపై ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఏఓ) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే ఆహార ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది.



**నివేదిక ప్రకారం..**
అంతర్జాతీయ ఆహార ధరలు ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో 2.4 శాతం పెరిగి, 128.5 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరాయి. గతేడాదితో పోలిస్తే 1 శాతం అధికం. నెలవారీ ప్రాతిపదికన వంట నూనెల ధరలు 5.1 శాతం, చక్కెర ధరలు 7.2 శాతం పెరిగాయి. గోధుమల ధరలు కూడా 4.3 శాతం మేర పెరిగాయి. ఎరువులు, మొక్కజొన్న ధరలు భారమయ్యాయి. ఇథనాల్‌కు డిమాండ్ పెరిగింది. యుద్ధం ప్రభావంతో సామాన్యులకు ఊరటనిచ్చేలా బియ్యం ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడం విశేషం. పశ్చిమాసియా సంక్షోభం వల్ల చమురు ధరలు పెరగడం, రవాణా వ్యవస్థలో అంతరాయం ఏర్పడటమే ఇందుకు ప్రధాన కారణమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉత్పత్తిపై ప్రభావం పడుతోందన్నారు. దీని వల్ల అంతర్జాతీయ మార్కెట్లు ద్రవ్యోల్బణం ఒత్తిళ్లకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం ఇలాగే కొనసాగితే సరఫరా గొలుసు దెబ్బతిని, ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు.




బ్యారెల్ చమురు 100 డాలర్లు కొనసాగితే
# వడ్డీ రేట్ల పెంపు తప్పదు
## హెచ్ఎస్‌బీసీ

ముడిచమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్ల పైన ఎక్కువకాలం కొనసాగితే, దేశంలో రిటెయిల్ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గరిష్ఠ లక్ష్య పరిమితి 6 శాతాన్ని దాటుతుం దని, ఫలితంగా వడ్డీ రేట్ల పెంపు అనివార్యమవుతుం దని విదేశీ బ్రోకరేజీ సంస్థ హెచ్ఎస్‌బీసీ అంచనా వేసింది. ముడి చమురు ధరల సగటు బ్యారెల్‌కు 100 డాలర్ల దిగువన ఉంటే, భారత్‌లో వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6% లోపే ఉంటుందని హెచ్ఎస్ బీసీ ఆర్థికవేత్తలు తమ గణాంకాల ఆధారంగా పేర్కొన్నారు. ముడిచమురు ధర దీర్ఘకాలం పాటు 100 డాలర్లపైనే కొనసాగితే మాత్రం ద్రవ్యోల్బణం 6 శాతాన్ని అధిగమించి, కచ్చితంగా వడ్డీ రేట్ల పెంపునకు దారితీస్తుందని వారు విశ్లేషించారు. మార్చి నెలలో బ్రెంట్ ముడిచమురు సగటు ధర 100 డాలర్లుగా నమోదు కావడం తో ప్రస్తుతం మనం ఒక 'కూడలి' వద్ద ఉన్నా మని వారు అభిప్రా యం వ్యక్తం చేశారు.

ఈనెల 6-8 వరకు ఆర్‌బీఐ పరపతి విధాన సమీక్ష జరగనుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరీ క్షీణించకుండా కాపాడేం దుకు.. వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఒక సాధనంగా వినియోగిస్తుందా అన్న ఊహాగానాల మధ్య హెచ్ఎస్‌బీసీ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. 'చమురు ధరల పెరుగుదల వల్ల, వృద్ధిపై ప్రతికూల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు, రూపాయి రక్షణ కోసం వడ్డీ రేట్లను పెంచడం చాలా ఖరీదైన వ్యవహారంగా మారుతుంది' అని నివేదిక స్పష్టం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ద్రవ్య పరపతి, ఆర్థిక విధానాల పరంగా తటస్థ వైఖరి అవలంబించడమే మేలని హెచ్ఎస్‌బీసీ ఆర్థికవేత్తలు సూచించారు. మార్కెట్లో సరఫరా వ్యవస్థలు ఇంకా పూర్తిగా మెరు గుపడనందున, డిమాండ ను పెంచే ప్రయత్నాలు చేస్తే, అది మళ్లీ ద్రవ్యోల్బణానికే దారి తీస్తుం దని పేర్కొన్నారు. ఆర్థిక లోటును 2025-26 ఆర్థిక సంవత్సరం స్థాయిలకు దగ్గరగా ఉంచాలని, లోటును కట్టడి చేసేందుకు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాలని సూచించారు. ద్రవ్యవిధానం వైపు చూస్తే, ప్రస్తు తం ఉన్న సరళమైన విధానం.. ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో ఉండేలా అనుమతిస్తుం దని వివరించారు. అయితే ఇంధన సంక్షోభం మరి కొన్ని వారాల పాటు కొనసాగితే, ద్రవ్యోల్బణాన్ని మించి, వృద్ధి క్షీణత ముప్పు తీవ్రంగా మారొచ్చని హెచ్ఎస్‌బీసీ అంచనా వేసింది.

## రిటైర్మెంట్ టైమ్‌లో రూ.2 కోట్లు
# పొందాలనుకుంటున్నారా?

పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవితం గడపాలని ప్రతి ఉద్యోగి కలగంటాడు. ఈ నేపథ్యంలో రూ.2 కోట్ల రిటైర్మెంట్ నిధి అనేది చాలా మందికి సాధారణ లక్ష్యంగా మారింది.

అయితే కేవలం బ్యాంకులో డబ్బు పొదుపు చేయడం ద్వారా ఈ లక్ష్యం సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలిక ప్రణాళిక, క్రమబద్ధమైన పెట్టుబడులు, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకున్న వ్యూహం అవసరం. ప్రస్తుతం నెలకు రూ.50,000తో కుటుంబ ఖర్చులు నిర్వహించగలిగినా, వచ్చే 20 సంవత్సరాల్లో అదే జీవనశైలి కొనసాగించాలంటే మరింత పెద్ద నిధి అవసరం అవుతుంది. ద్రవ్యోల్బణం కారణంగా వస్తువుల ధరలు పెరుగుతుండటంతో, ఈ రోజు సరిపడే మొత్తం భవిష్యత్తులో తక్కువగా మారే అవకాశం ఉంది. అందుకే త్వరగా పెట్టుబడులు ప్రారంభించడం కీలకం.

ముఖ్యంగా సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌లు (సిప్‌లు) దీర్ఘకాలంలో కాంపౌండింగ్ ద్వారా పెద్ద మొత్తాన్ని సృష్టించడంలో సహాయపడతాయి. పెట్టుబడుల విషయంలో ఒకే మార్గాన్ని ఎంచుకోవడం ప్రమాదకరం. కేవలం సురక్షిత మార్గాలైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా పూర్తిగా స్టాక్ మార్కెట్‌పై ఆధారపడటం రెండూ రిస్క్‌ను పెంచుతాయి. అందుకే పెట్టుబడులను విభజించడం ముఖ్యమైనది. ఈక్విటీ, డెట్, ఇతర సురక్షిత ఆస్తుల మధ్య




సమతుల్యత ఉండేలా పోర్ట్‌ఫోలియోను రూపొందించుకోవాలి. ఇది మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

మరోవైపు స్టాక్ మార్కెట్ స్థిరంగా ఉండదు. పదవీ విరమణకు సమీపంలో మార్కెట్ పడిపోతే, పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఉదాహరణకు 30 శాతం పతనం జరిగితే రూ.2 కోట్ల నిధి రూ.1.6 కోట్లకు తగ్గిపోవచ్చు. ఈ రిస్క్‌ను తగ్గించేందుకు వయసు పెరుగుతున్న కొద్దీ ఈక్విటీ పెట్టుబడులను తగ్గించి, డెట్ ఫండ్‌లు లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్ల వాటాను పెంచడం అవసరం. నిపుణుల ప్రకారం ద్రవ్యోల్బణాన్ని పట్టించుకోకపోవడం, మొత్తం డబ్బును ఒకే ఆస్తి వర్గంలో పెట్టడం, పెట్టుబడులను సమీక్షించకపోవడం వంటి పొరపాట్లు రిటైర్మెంట్ ప్రణాళికను దెబ్బతీస్తాయి. సరైన క్రమశిక్షణతో, ముందస్తు ప్రణాళికతో పెట్టుబడులు కొనసాగిస్తే, 20 ఏళ్లలో రూ.2 కోట్ల నిధి నిర్మించడం సాధ్యమేనని వారు సూచిస్తున్నారు.

## పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట ఏప్రిల్ 04 (నినాదం ): గట్ల మల్యాల గ్రామంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం లో పాల్గొన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ గట్లమల్యాల అభివృద్ధికి నా వంతు కృషి చేశా.. అమ్మ వారి దయతో మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు .గట్లమల్యాలతో పాటు వాగు అవతల గ్రామాలకు విద్య, వైద్యం, సాగునీరు అందించామన్నారు.కరోనా కష్టకాలం లోనూ కేసీఆర్ రైతుబంధు ఇస్తే, నేడు మూడు సీజన్లుగా రైతుబంధు రాని పరిస్థితి.ఉంది అన్నారు గట్లమల్యాల అభివృద్ధికి ఎప్పటికీ నా వంతు సహకారం అందిస్తాఅన్నారు ఈ కార్యక్రమం లో నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్‌లో తాగునీటి సమస్యకు పరిష్కారం

**ఆనందం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు**

**డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ డివిజన్ ఎస్.వి. మోడల్ స్కూల్ సమీపంలో సుమారు ఐదు నెలలుగా తాగునీటి పైప్లైన్ బ్లాక్ కావడంతోస్థానికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు సార్లు వాటర్ వర్క్స్ కార్యాలయాన్ని సందర్శించి, స్థానిక మేనేజర్ ఈశ్వరయ్యకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ సమస్యకు పరిష్కారం లభించలేదు.ఈ నేపథ్యంలో సమస్యను బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పుప్పాల భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. స్థానిక ఎమ్మెల్యే కు విషయం తెలియజేయగా, ఆయన హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బి జీఎంతో సంప్రదించి పైప్ లైన్ మరమ్మత్తు పనులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు.వాటర్ వర్క్స్ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకొని బ్లాక్ అయిన పైపును సవరించి, ప్రత్యామ్నాయ లైనుతో అనుసంధానం చేశారు. దాంతో బస్తీలో తాగునీటి సరఫరా పునరుద్ధరించబడింది.చాలా రోజులుగా తాగు నీటి కొరతతో ఇబ్బంది పడిన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, పుప్పాల భాస్కర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ గౌడ్, తాటి రవికుమార్ స్థానికులు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్యం..దేశానికి రక్షణ



**అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ వినతి**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 4 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల్లో గర్భాశయ (సర్వైకల్) క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించే పోస్టర్‌ను శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నుంచి 14 ఏళ్ల బాలికల గర్భాశయంలోని హెచ్‌పివి వ్యాక్సిన్ క్యాన్సర్‌ను నివారించ డానికి ఎంతగానో దోహదపడు తుందన్నారు. బాలికల ఆరోగ్య పరిరక్షణ దేశ భవిష్యత్తుకు బల మైన పునాది అని నాయకులు పేర్కొన్నారు.సమా జానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడుతూ, ఈ అవగాహన ప్రేరణగా నిలిచిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను, అలాగే తెలంగా ణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ వేణు గౌడ్, జనరల్ సెక్రటరీ దివాకర్, అడ్డు సుధాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

### మహనీయుల జయంతి
## ఉత్సవాలు విజయవంతం చేయాలి

**ఉత్సవ సమితి**
**అధ్యక్షులు రామచందర్**



**వికారాబాద్, ఏప్రిల్ 4(నినాదం ):** ఈ నెలలో నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని జయంతి ఉత్సవ సమితి అధ్యక్షుడు రామచందర్ పిలు పునిచ్చారు.శనివారం వికారాబాద్ జిల్లా కేంద్ర ంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉత్సవ సమితి అధ్యక్షులు రామ్ చందర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14న రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి జరుగనున్నట్లు తెలిపారు. ఈ జయంతి ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి సభ్యులు, ఉత్సవాల ప్రధాన కార్యదర్శి పుష్పలత, మాజీ ఉత్సవాల కమిటీ చైర్మన్ సి జగదీష్, మిద్దె రాములు,అడ్వకేట్ అశోక్, తిమ్మాని శంకర్ సిపిఎం పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, బీ ఆర్ ఎస్ నాయకులు పాడిగల అశోక్, ఎర్రోళ్ల ఆనంద్, నర్సింలు,రవీందర్, అడ్వకేట్ మల్లేష్, గీత, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు విస్తరణలో భవన యజమానులకు
## అన్యాయం జరగకూడదు



**జోనల్ కమిషనర్‌కు వినతి**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 4 (నినాదం):** జిహెచ్ఎంసి శంషాబాద్ సర్కిల్ ప్రాంతంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల వల్ల స్థానిక భవన యజమానులు నష్టపోకుండా చూడాలని కోరుతూ మాజీ ప్రజాప్రతినిధులు జోనల్ కమిషనర్ చంద్రకళకు విన్నవించారు. శంషాబాద్ బస్ స్టాండ్ నుండి రాళ్లగూడ వరకు జీహెచ్ఎంసీ చేపట్టిన రోడ్డు వెడల్పు పనుల నేపథ్యంలో, శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను శనివారం మాజీ సర్పంచ్ =. గణేష్ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల వల్ల ఇరువైపులా ఉన్న భవన యజమానులకు ఎలాంటి ఆస్తి నష్టం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని భవన యజమానుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపడితే, పట్టణ ప్రజలందరూ మున్సిపల్ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరిస్తారని నేతలు స్పష్టం చేశారు.అభివృద్ధి పనుల వల్ల ఎవరూ నిరాశ్రయులు కాకుండా, అధికారులందరూ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని కోరారు. "పట్టణ అభివృద్ధికి మేమంతా అండగా ఉంటాం. దశాబ్దాలుగా ఇక్కడ నివాసం ఉంటున్న, వ్యాపారాలు చేసుకుంటున్న వారికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని వారు పేర్కొన్నారు. మాజీ పీఏసీఎస్ చైర్మన్ కోలన్ మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్, కోఆప్షన్ మెంబర్ ప్రసాద్‌తో పాటు పలువురు భవన యజమానులు పట్టణ వాసులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. పటాన్చెరులో ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం**



**పటాన్చెరు, ఏప్రిల్4 (నినాదం) :** ఏసుక్రీస్తు బోధనలు విశ్వ మానవ సమానత్వానికి దోహదం చేశాయని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని శనివారం పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రన్ ఫర్ జీసస్ ద్విచక్ర వాహనాల ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, అనురాగం ఆప్యాయతో మెలగాలని క్రీస్తు తన బోధనల ద్వారా విశ్వవ్యాప్తంగా ప్రచారం చేశారని తెలిపారు. నియోజకవర్గంలో నూతన చర్చిల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వెంకటేష్, నరేష్, జీవన్, వివిధ క్రిస్టియన్ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

**ఎమ్మెల్యే జిఎంఆర్**

**30 లక్షల రూపాయల విలువైన**

**సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**





**పటాన్చెరు, ఏప్రిల్ 04(నినాదం):** పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో.. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు సంబంధించిన 75 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 30 లక్షల 67 వేల రూపా యల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, పృథ్వీరాజ్, శంకర్ రెడ్డి, శివరాజ్, రాజు, శంకర్, ప్రమోద్ గౌడ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరంగర్ చౌరస్తాలో ఫుట్పాత్ అక్రమ తొలగింపు




**రాజేంద్ర నగర్, ఏప్రిల్ 4 (నినాదం):** ఆరాంఘర్ చౌరస్తా నుంచి మెహిది పట్నం వైపువెళ్లే మార్గంలో వెలసిన ఫుట్ పాత్ ఆక్రమణలను జీ హెచ్ ఎం సి అధికారులు జేసిబిల సహాయంతో శనివారం తొలగించారు. పిస్తా హౌస్ నుంచి పీవీఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే ర్యాంప్ వరకు ఫుట్ పాత్ అక్రమణల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఈ ట్రాఫిక్ సమస్య వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. ప్రధానంగా నగరం నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వీ ఐ పీ లు రాకపోకలు సాగిస్తుంటారు. ఆరాంఘర్ చౌరస్తా లోని పిస్తా హౌస్ ముందు వాహనాల అక్రమ పార్కింగ్, ఫుట్ పాత్ అక్రమణాల వల్ల సమస్య తీవ్ర మౌతుంది. ఈ సమస్యపై ప్రజలనుంచి అనేక ఫిర్యాదులు అధికారులకు వెళ్ళాడంతో జీహెచ్ ఎం సి, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ అధికారులు సమన్వఎంతో ఈ ఆక్రమణలను కూల్చివేశారు.

### మూత్రశాల గదుల ప్రక్కన
## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**అయ్యో పాపం అంటున్న రైతులు**





**చేగుంట, ఏప్రిల్ 4 (నినాదం) :** మాసాయిపేట మండల కేంద్రంలోని మాసాయిపేట పట్టణం గ్రామ శివారులోన బంగారమ్మ దేవాలయం, ప్రక్కన గల, మూత్ర శాల గదుల ప్రక్కన చెట్టు కింద ఒక గుర్తు తెలియని భిక్షాటన చేసే వ్యక్తి వయస్సు సుమారు 30 నుంచి 35 సంవత్సరాలు గల వ్యక్తి అనారోగ్యముతో చనిపోయి ఉంటారని పక్కన ఉన్న రైతులు పాత చారులు గ్రామ సర్పంచికి సమాచారం అందించారు అనంతరం విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇట్టి విషయములో మాసాయిపేట గ్రామ సర్పంచి వీరన్న గారి కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకో ని దర్యాప్తు ప్రారంభించినైనది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం అట్టి గుర్తుతెలియని వ్యక్తి వివరాలు తెలిసినచో చేగుంట పోలీస్ వారికి తెలుపగలరు అని కోరారు

### కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్య క్షులుగా శ్రీ రాం యాదవ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 4 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యాక్షుడిగా మల్కాజిగిరి సర్కిల్ మీర్జాలగూడ లోని చిన్మయ్ మార్గ్ కు చెందిన జంగాల శ్రీ రాం యాదవ్ నియమితుల య్యారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సంద ర్భంగా శ్రీ రాం యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులను తూచతప్పకుండా అమలుచేస్తు, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్ళి, పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని, తన పై నమ్మకం తో అధిష్టానం తో మాట్లాడి ఈ అవకాశం కల్పించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంబేద్కర్ జయంతికి స్పీకర్‌కు ఆహ్వానం



**రంగారెడ్డి బ్యూరో, ఏప్రిల్ 4 (నినాదం) :** ఘట్ కేసర్ మండలం అన్నోజిగూడ గ్రామంలో ఈనెల 14న జరుగు అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రతి గడ్డం ప్రసాద్ కుమార్ ను వివిధ సంఘాల నాయకులు ఆహ్వానించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో కపిలవస్తు బుద్ధ విహార్ ట్రస్ట్ అధ్యక్షులు బాలాజీ సోన్ కాంబ్లే, సమతా సైనిక దళ్ రాష్ట్ర సంఘటకులు డాక్టర్ మహేందర్ జాదవ్, రాష్ట్ర ప్రణాళిక అధికారి శుభం కాంబ్లే, సామ్రాట్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భీమ్ మోడ్కే, నాయకులు సురేష్ కాంబ్లే, కుమార్ దోసల, కసుకుర్తి శ్రీహరిలు స్పీకర్ ను కలిసి అంబేద్కర్ జయంతి సందర్భంగా అక్కడ నిర్వహించు కార్యక్రమాలను వివరించారు. 14వ తేదీ భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ను ఆరాధించడం కాదని, ఆయనను ఆచరించాలని సూచించారు. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న మతోన్మాద, కులోన్మాద ఘటనలకు అంబేద్కర్ ఆలోచన విధానమే సరైన సమాధానం అన్నారు. ఈ దేశంలో మనుషుల మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా సోదర భావంతో దేశ సమాగ్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అంబేద్కర్ కోరుకున్నారని అన్నారు. కులమత విభేదాలు వీడి సమ సమాజం కోసం ఆయన కన్న కలలను నిజం చేసేందుకు యువత చైతన్యవంతమై కృషి చేయాలని పిలుపునిచ్చారు. 14న అన్నోజిగూడలో జరుగు భారీ ర్యాలీ, బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి

**పిరికిపంద చర్యను తీవ్రంగా ఖండించిన కొత్త ప్రభాకర్ రెడ్డి**

**చర్యలు తీసుకోకపోతే గజ్వేల్ అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరిక**



**దుబ్బాక, ఏప్రిల్ 4:( నినాదం):** గజ్వేల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన దాడిని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఉందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయ భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ హింసాత్మక చర్యలకు దిగడం ప్రజాస్వా మ్య వ్యవస్థను అవమానపరచడమేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకత్వంపై ఇలాంటి దాడులు చేయడం కాంగ్రె స్ నాయకుల అసహనం, నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. రాష్ట్రాని కి చెందిన ప్రధాన ప్రతిపక్ష నాయకుడి కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు దౌర్జన్యానికి దిగడం ఏమి టని ప్రశ్నించారు. ఫోటో లు ఏర్పాటు చేయాల్సి ఉంటే సంబంధిత అధికారులు చూసుకో వాల్సిందే కానీ, కాంగ్రెస్ నాయకులకు సంబంధం ఏమిటని అన్నారు .తెలంగాణలో శాంతి భద్రతలు అదుపు తప్పుతు న్నాయనడానికి గజ్వేల్‌లో జరిగిన ఈ దాడే ఉదాహరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కెసిఆర్ హయాంలో గజ్వేల్ అభివృద్ధి దిశగా ముందడుగు వేసిందని, ప్రస్తుతం విమర్శలు చేసే నాయకులు గత రెండేళ్లలో ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే గజ్వేల్ అగ్గిబాటగా మారుతుందని హెచ్చరిం చారు.తెలంగాణ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను రాష్ట్ర ప్రజలంతా తీవ్రంగా ఖండిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

## డిహెచ్‌పిఎస్ రెండో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**దళిత హక్కుల పోరాట సమితి వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మల్లేశం**



**జవహర్ నగర్, ఏప్రిల్ 4 (నినాదం):** ఈనెల 17, 18 వ తారీకు న జరిగే డి.హెచ్.పి.ఎస్ రెండవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, జవహర్ నగర్ లోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో శనివారం వాల్పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మల్లేశం హాజరై మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు అనగారిన వర్గాలను అణచి వేస్తూనే ఉన్నాయని మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాల పరిపాలనలో నేటికీ దళితులపై జరుగుతున్న దాడులు ఆగట్లేదని అంటరాని తనం కులవివక్షత ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలు దళితులను నేటికీ అన్ని రంగాల్లో అభివృద్ధికి ఆ మడ దూరంలో నెట్టి వేస్తున్నాయన్నారు. ఈనెల 17 ,18 వ తారీకుల్లో వరంగల్లో జరిగే రాష్ట్ర మహాసభలకు ప్రజా సంఘాలు, మేధావులు, హాజరై ఈ సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి శంకర్, యాదగిరి, ఎల్లయ్య, శంకర్, సోమయ్య, జయమ్మ, మల్లిక, కృష్ణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో అసెంబ్లీని సందర్శించినలయోలా స్కూల్ విద్యార్థులు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 04 (నినాదం):** సరూర్‌నగర్‌లోని లోయోలా ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం నాంపల్లిలో ఉన్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, రాష్ట్ర శాసన మండలి, రాష్ట్ర మ్యూజియంకు విజ్ఞానదాయ కమైన పర్యటనకు బయలుదేరారని కరస్పాండెంట్ ఎంఐ గుల్షాని, లయోలా ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కె.హర్షిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పర్యటనలో భాగంగా భవిష్యత్ తరాలకు స్ఫూర్తి పొందే విధంగా విద్యార్థులను తయారు చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ పాలన అనే అంశంపై అవగాహన కల్పించడానికి పరిపాలన, చరిత్ర, సాంస్కృతిక వారసత్వ సంపద గురించి ప్రత్యక్ష అనుభవాన్ని అందించడం జరిగిందన్నారు. యువ విద్యార్థులలో పౌర చైతన్యాన్ని పెంపొందించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ, రాష్ట్ర శాసన మండలి, రాష్ట్ర మ్యూజియంకు విజ్ఞానదాయకమైన పర్యటనలో సందర్శించిన విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయోలా ఉన్నత పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయరాణి, అకడమిక్ ఇన్‌చార్జ్ రాధిక, అకౌంట్స్ విభాగం, ఉపాధ్యాయులు ఫాతిమా బేగం, సత్యవతి, శ్రావంతి, రేష్మా బేగం, కెమెరామెన్ ప్రవీణ్ కుమార్, ఎం.జతిన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ శిక్షణ తరగతులు



**కొల్చారం ఏప్రిల్ 4( నినాదం):** కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతుల మండల కార్యవర్గ సమావేశీ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ పంతుల హరీష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వివిధ కాలంశాల పై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ నాయకులు మరియు జిల్లా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జిలు మండల కార్యవర్గ సభ్యులు జిల్లా నాయకులు వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ శిక్షణ తరగతులలో మొదటి అంశం బిజెపి చరిత్ర పై భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్లాస్ మల్లేశం గౌడ్ గారు వివరించడం జరిగింది.రెండో అంశం సైద్ధాంతం భూమిక నీ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ గారు వివరించడం జరిగింది.మూడవ అంశం మన కార్య పద్ధతి అనే అంశాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు నందా రెడ్డి గారు వివరించడం జరిగింది.నాలుగో అంశం కార్య విస్తరణ నర్సాపూర్ మాజీ కౌన్సిలర్ శ్రీ గోడ రాజేందర్ గారు వివరించడం జరిగింది. ఐదవ అంశం బూత్ నిర్వహణ ను బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు పోతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ గారు వివరించడం జరిగింది.ఆరవ అంశం అంత్యోదయ సిద్ధాంతాన్ని బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ గారు వివరించడం జరిగింది. ఏడవ అంశం సోషల్ మీడియా ని నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ భూచేష్ యాదవ్ కొల్చారం మండలంలోని కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు, శక్తి కేంద్రం ఇన్చార్జిలకు, వివిధ మోర్చా నాయకులకు వివరించడం జరిగింది.అదే విధంగా మండల పార్టీ అధ్యక్షుడు హరీష్ మాట్లాడుతూ బిజెపి అనే ఒక పార్టీ సిద్ధాంతం పరంగా నడిచే పార్టీ అని అలాగే ఏకాత్మత మానవతావాదని నమ్మిన పార్టీ అని అంత్యోదయ సిద్ధాంతాన్ని నమ్మిన పార్టీ అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్కింగ్ సమస్యతో పరేషాన్

### అత్యవసర సేవలకు అడ్డంకులు

### ప్రజల ఆందోళన

### పట్టించుకోని అధికారులు

**నల్లగొండ ప్రతినిధి 04 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీ ప్రాంతంలో పార్కింగ్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ఈ ప్రాంతంలో అనేక ప్రైవేట్ మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉండటంతో, రోగులు మరియు వారి బంధువులు అధిక సంఖ్యలో వాహనాలతో రావడం జరుగుతోంది. అయితే, సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో రహదారుల రెండువైపులా వాహనాలు




నిలిపివేయడం వల్ల రహదారి పూర్తిగా ఆక్రమించబడుతోంది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వాహనాలు ఆసుపత్రుల వద్దకు చేరుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కొన్నిసార్లు రోగులను ఆసుపత్రి వరకు నడిచే పరిస్థితి ఏర్పడుతోంది. ఇది రోగుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతోంది. అదేవిధంగా, ఈ ప్రాంతంలో ఉన్న చిల్డ్రన్స్ ఆసుపత్రులు కూడా ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఎప్పుడైనా అగ్ని ప్రమాదం వంటి అనుకోని సంఘటనలు జరిగితే, అగ్నిమాపక సిబ్బంది వాహనాలు లోపలికి చేరుకోవడం అసాధ్యమయ్యే పరిస్థితి ఉంది. ఇది ప్రజల భద్రతకు తీవ్రమైన ముప్పుగా మారింది. స్థానిక ప్రజలు మరియు రోగుల కుటుంబ సభ్యులు ఈ సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, పార్కింగ్ సదుపాయాలు కల్పించడం, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం, అవసరమైతే నో పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా హెచ్‌పివి వాక్సినేషన్ ప్రారంభం



**డోర్నకల్ /మరిపెడ, ఏప్రిల్ 04(నినాదం):** మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం (హ్యూమన్ పాపిలోమా వైరస్) వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరావు, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మెరుగు రాముతో కలిసి పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరావు మాట్లాడుతూ.. మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో (హెచ్ పి వి )వ్యాక్సిన్ అద్భుతంగా పనిచేస్తుందని తెలిపారు. "ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ పిల్లలకు ఈ వాక్సిన్ అందేలా చూడాలి"అని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా 14-15 ఏళ్లలోపు బాలికలకు ఈ టీకా వేయించడం ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ మెరుగు రాము మాట్లాడుతూ.. ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న ఇలాంటి చర్యలు అభినందనీయమని, ఈ సమాచారాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి అర్హులైన బాలికలందరికీ టీకాలు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుగులోతు రవి, డాక్టర్ పూజిత, మంగమ్మ, స్టాఫ్ నర్స్ పద్మ, చైతన్య,రత్న మరియు సంతోష్ అయ్యగారు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పెబ్బేరు క్రీడలకు కొత్త ఊపు

### ఆధునిక మైదానాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధం

### జర్మన్ టెక్నాలజీతో క్రీడ మైదానాలు నిర్మాణం



**పెబ్బేరు, ఏప్రిల్ 04 (నినాదం):** జిల్లాలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను గుర్తించి, యువతను ప్రోత్సహించడం ద్వారా క్రీడలను అభివృద్ధి చేయడం ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పిజెపి క్యాంప్ ఆవరణలోని ఖేలో ఇండియా ఫుట్‌బాల్ మైదానాన్ని పరిశీలించారు. క్రీడాకారుల సౌకర్యార్థం కలెక్టర్ స్వంత నిధులతో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని కూడా పరిశీలించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి కలెక్టర్ చూపుతున్న చొరవను శివసేనారెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా జర్మన్ టెక్నాలజీతో వనపర్తి జిల్లా పెబ్బేరులో ఒకే ప్రాంగణంలో ఫుట్‌బాల్, హాకీ టర్ఫ్‌తో పాటు 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం పిజెపి క్యాంప్ పరిధిలోని మున్సిపాలిటీకి చెందిన సుమారు పది ఎకరాల స్థలాన్ని క్రీడా ప్రాధికార సంస్థకు బదిలీ చేస్తూ తీర్మానం చేస్తే, రూ.2.50 కోట్ల వ్యయంతో ఆధునిక మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు సంస్థ సిద్ధంగా ఉందన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**కమలాపూర్, ఏప్రిల్ 4 (నినాదం):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని సిఐడి కార్యాలయంలో, విచారణకు హాజరవు తుండడంతో మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, మాజి సర్పంచ్‌లు, మాజి ఎంపీటీసీ లను కమలాపూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, వంగపల్లి సర్పంచ్ నకీర్త రాజు, మర్రిపల్లి గూడెం కదురు తిరుపతి, మాజి సర్పంచ్ అంకతి సాంబయ్య, కట్కూరి తిరుపతి రెడ్డి,మాజి ఎంపీటీసీ సంపత్ రావు,శ్రీదర్ రావు, దుర్వెస్, పలువురు నాయకులు ఉన్నారు.

## మిల్లర్ల సిండికేట్‌తో రైతులకు తక్కువ ధర

### ఐకెపి కేంద్రాలు వెంటనే తెరవాలి

### మాజీ మార్కెట్ చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 04 (నినాదం):** మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి రైతులకు సరైన గిట్టుబాటు ధర రాకుండా మోసం చేస్తున్నారని మిర్యాలగూడ మాజీ మార్కెట్ చైర్మన్ చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని పలు రైస్ మిల్లుల వద్దకు వెళ్లి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి ధాన్యం ప్రారంభమైన మొదటి రోజుల్లో క్వింటాలకు 2,750 ధరలు ఇచ్చిన వ్యాపారులు మూడు రోజులుగా సిండికేట్ గా ఏర్పడి 2400 మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి పెద్ద మొత్తంలో ధాన్యం ఇక్కడ మిల్లులకు వస్తున్నందున ప్రభుత్వం సరిహద్దు చెక్పోస్టులు ఏర్పాటు చేసి నియంత్రించాలని కోరారు. ఖచీవీ, మహేంద్ర చింటూ రకాలను కొందరు మిల్లర్లు మాత్రమే కొనుగోలు చేస్తూ క్వింటాల్కు 2100 మాత్రమే ధర చెల్లిస్తున్నారని రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. గత ఏడాది యాసంగి బోనస్



ఇంతవరకు రైతులకు చెల్లించలేదని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఐకెపి కేంద్రాల వెంటనే తెరిచి ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులకు బోనస్ ఇవ్వాలని కోరారు. రైతులు వారం రోజులుగా ఆందోళన చెందుతున్న ఎంపీ ఎమ్మెల్యే అధికారులు మిల్లు వద్దకు కనీసం వెళ్లకపోవడం శోచనీయమన్నారు. ఆయన వెంట మండల బారాస అధ్యక్షుడు మట్టపల్లి సైదయ్య, సర్పంచులు ప్రసాద్ సాగర్ నాయక్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రైతులు మధుసూదన్ నాగేశ్వరరావు వెంకన్న నందకిషోర్ నిఖిల్ రెడ్డి, చరణ్ రెడ్డి , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌తో పంట ధ్వంసం... రైతుల ఆవేదన

### పురుగుల మందు డబ్బాతో రైతుల నిరసన

### నిందితులపై చర్యల కోసం డిమాండ్



**కోదాడ,ఏప్రిల్ 4(నినాదం):** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగాపురంలో రైతుల ఆవేదన భగ్గుమంది. తమ కష్టార్జిత పంటను గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌తో తొక్కించి నాశనం చేశారని ఆరోపిస్తూ రైతులు పురుగుల మందు డబ్బాతో శనివారం నిరసనకు దిగారు. గ్రామానికి చెందిన రైతులు మల్లు వెంకట్ రెడ్డి, మల్లు సైదిరెడ్డి, మల్లు యేసు రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. బాధితుల వివరాల ప్రకారం, గ్రామ శివారులోని సుమారు మూడు ఎకరాల పొలంలో వారు ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే దశలో ఉండగా, అర్ధరాత్రి సమయంలో దుండగులు ట్రాక్టర్‌తో పొలంలోకి దూసుకెళ్లి పంటను పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ ఘటన వెనుక బిక్షమా రెడ్డి అనే వ్యక్తి ఉన్నాడని రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఉద్దేశపూర్వకంగా ఈ దాడికి పాల్పడ్డాడని వారు పేర్కొన్నారు. "మా చెమటోడ్చి పండించిన పంటను ఇలా నాశనం చేయడం మా జీవనాధారంపై దాడి చేసినట్లే" అని బాధితులు వేదన వ్యక్తం చేశారు. పంట నాశనంతో తీవ్ర ఆర్థిక నష్టానికి గురయ్యామని, వెంటనే నష్టపరిహారం అందించడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. పరిస్థితి విషమించకుండా అధికారులు వెంటనే స్పందించాలని కోరుతూ పురుగుల మందు డబ్బతో నిరసన తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చే వివరాలు సేకరించారు.

### మండల కమిటీ ఏర్పాటుకు

## అబ్జర్వర్ల నియామకం

**కమలాపూర్, ఏప్రిల్ 4 (నినాదం):** కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల నూతన కమిటీ ఏర్పాటుకు అబ్జార్వర్లు ను నియామకం చేసినట్లు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పాత కమిటీలను రద్దు చేశామన్నారు. కమలాపూర్ మండల అబ్జర్వర్లు గా సొల్లు బాబు,కాజీపేట శ్రీనివాస్ లను నియామకం చేశామని తెలిపారు. ఈ నెల ఆరు న మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హాల్ లో సమావేశంలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో చర్చించి నూతన కమిటీ నియామకం జరుగుతుందిని,ఈ సమావేశానికి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు.

## చేనేత పరిశ్రమ సంక్షోభంతో జీవనోపాధి కోల్పోతున్నాం

- టెండర్ విధానాన్ని పునఃపరిశీలించాలి
- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు సతీష్‌కుమార్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** తెలంగాణలో వేలాది కుటుంబాలకు ఆధారమైన చేనేత పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం టెస్కో అమలు చేస్తున్న టెండర్ విధానం కారణంగా ధరల పోటీ పెరిగి, మధ్యవర్తులు తక్కువ ధరలకు పనులు



దక్కించుకుంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల చేనేత కార్మికులకు తగిన కూలి అందక వారి జీవనోపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఈ విధానం వల్ల చిన్న చేనేత సహకార సంఘాలు పోటీలో నిలవలేక ఆర్థికంగా బలహీనపడుతున్నాయని, యువత ఈ వృత్తి నుంచి దూరమవుతున్నారని తెలిపారు. ఇది కొనసాగితే సంప్రదాయ చేనేత వృత్తి కనుమరుగయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చేనేత కార్మికులకు న్యాయమైన పారితోషికం కల్పించేలా, సహకార సంఘాలకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా టెస్కో టెండర్ విధానాన్ని తక్షణమే పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి చేనేత కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. కార్యక్రమంలో చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల మహేందర్, పద్మశాలి సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, రాజేష్, రవీందర్, పల్లవేని సంపత్, పెంట రంజిత్ కుమార్, పెంట వేణు, రాజేందర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బి.ఆర్.ఎస్.వి నాయకుల ముందస్తు అరెస్ట్

**అమరచింత, మార్చి 4, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని బి. ఆర్. ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శనివారం అమరచింత నుండి అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బీఆర్ఎస్ బీఆర్ఎస్వి నాయకులను ఎస్సై స్వాతి ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడు జిల్లా అధ్యక్షులు తోకలి రమేష్ నాయుడు తాటికొండ రమేష్



మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసిన ప్రజల తరుపున ప్రశ్నించడం ఆపమని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరే వరకు ఈ కాంగ్రెస్స్ ప్రభుత్వానికి వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిరసన తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో , మాజీ కో ఆప్షన్ నెంబర్ షానవాజ్ ఖాన్ బి. ఆర్. ఎస్ మండల నాయకులు మీనిగ వెంకటేష్, డి సి పూరషోత్తం జి.రవి, వెంకట్ రాములు అలీ పాషా రాఘవేంద్ర శేఖర్ ఉన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.!

### భవనం పైనుండి దూకిన విద్యార్థిని

### తొలుత ప్రైవేటు దవఖానాలో చికిత్స..

### మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు...

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**కోదాడ,ఏప్రిల్ 4(నినాదం):** కోదాడ పట్టణంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని కళాశాల భవనం పై నుండి దూకడంతో తీవ్ర గాయాల పాలైన దుర్ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.. ఈ హఠాత్ సంఘటనతో కళాశాలలోని విద్యార్థినులు ,సిబ్బంది, యాజమాన్యం షాక్ కు గురయ్యారు. విద్యార్థినులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం



మండలం బీరోలు గ్రామానికి చెందిన బూరుగుమైనా(22) ఈ కళాశాలలో ఇంజనీరింగ్ నాలుగు సంవత్సరం చదువుతున్నది.. ఫోన్లో మాట్లాడుకుంటూ శుక్రవారం రాత్రి హఠాత్తుగా కళాశాల భవనం పై అంతస్తు నుండి దూకటంతో ఆమె తలకు కాళ్లకు తీవ్ర గాయాల పాలై రక్తస్రావం అవటంతో గమనించిన విద్యార్థినులు కళాశాల సిబ్బంది హుటాహుటిన కోదాడలోని ఓ ప్రైవేటు తరలించగా వైద్యులు అత్యవసర చికిత్స చేశారు.... దీంతోపాటు ప్రమాద సమాచారాన్ని విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు.. బలమైన గాయాలతో విద్యార్థిని మైనా ఆరోగ్య పరిస్థితి విషమించటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.. భవనం పై అంతస్తు నుండి ప్రమాదవశాత్తు జారిపడిందా,.. లేక వ్యక్తిగత కారణాలా.. లేక మరేమన్నా బలమైన కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. ఈ దుర్ఘటనతో కళాశాల విద్యార్థినులు సిబ్బంది యాజమాన్యం ఆందోళనకు గురయ్యారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వేగవంతం చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం గణపురం మండలం మైలారం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణం మ్యాపు ద్వారా సమీక్షించిన కలెక్టర్, వచ్చే సంవత్సరం జూన్ నాటికి పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. పనుల నాణ్యతను కాపాడుతూ నిర్దేశించిన సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా, టిజిఈడబ్ల్యూఐడిసి అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర



సమన్వయంతో పని చేసి నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, టిజిఈ డబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజల దాహార్తిని తీర్చడానికి

## చలివేంద్రం ఏర్పాటు..

### కాంగ్రెస్ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి



**డోర్నకల్ /మరిపెడ, ఏప్రిల్ 04(నినాదం):** సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బాలవికాస సంస్థ మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయ పల్లెం గ్రామపంచాయతీ పరిధిలోని మర్రిగూడెం లో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బోడ సోమ్లా,ఉప సర్పంచ్ షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడాన్ని అభినందిస్తున్నాను అన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున బాటసారులకు దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ఇతరులకు ఆలోచింపజేసే విధంగా ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, సెంట్రల్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహ కోఆర్డినేటర్స్ జుజురి ఉపేంద్ర,గుగులోత్ కవిత, గ్రూప్ లీడర్స్ సమ్మక్క, సావిత్రి,ప్రమీల, జయమ్మ,కురుభి, యూత్ మెంబర్స్,గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతమైన ప్రకృతి చికిత్స వైద్య శిబిరం



**అమరచింత, ఏప్రిల్ 4(నినాదం):** ఆర్యవైశ్య అఫీషియల్స్ ఙ ప్రొఫెషనల్స్ (ఆవోపా) ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరు పట్టణంలోని శిరిడి డి సాయి వర్తక భవనంలో ప్రకృతి వైద్య శిక్ష శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ రామ్ మనోహర్ లోహియా వారి ప్రకృతి వైద్యం ఆక్యుపెన్సర్ వంటి వివిధ చికిత్సలను నిర్వహించారు. చికిత్సకు విశేష స్పందన లభించినట్లు ఆవోపా అధ్యక్షులు టి నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, సూరంపల్లి సిద్దేష్, పెండ్యాల గోపాలకృష్ణ, జగదీష్ సహదేవుడు రాజేంద్రప్రసాద్ ఈశ్వర్ నరహరి గుప్తా కరుణాకర్ ఆర్యవైశ్య సంఘ పెద్దలు వనితా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో అంబలి కేంద్రం ప్రారంభం



**పెబ్బేరు, ఏప్రిల్ 04 (నినాదం):** వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తి నివారణకు పెబ్బేరు పట్టణ ఆర్యవైశ్యులు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని వాసవి మాత షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం ఆధ్వర్యంలో భీమిశెట్టి బాలచంద్రయ్య స్మారకార్థం ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన కుమారులు విజయభాస్కర్, రవిబాబు, కోడళ్లు కవిత, సుభాషిణి సహకారం అందించారు. ఆర్యవైశ్య పట్టణ, మహిళా, యువజన సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఛైర్మన్ శివసేన రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీనివాస్ గౌడ్ శనివారం అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు డి.మహేష్, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విశ్వనాథం, షకీల్, రాములు, శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి మందుపై 60 రోజుల నిషేధం

### క్రయవిక్రయాలు బంద్

**కోదాడ,ఏప్రిల్ 4(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అత్యంత ప్రమాదకరమైన రసాయన పురుగుమందుగా గుర్తింపు పొందిన పారాక్వాట్‌పై (గడ్డి మందు) 60 రోజులపాటు పూర్తి నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వచ్చినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. వ్యవసాయం, సహకార శాఖ ఆధ్వర్యంలో తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పారాక్వాట్ మరియు దాని ఉత్పత్తుల అమ్మకం, నిల్వ, పంపిణీ, తయారీ, వినియోగం పూర్తిగా నిషేధించబడింది. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. పారాక్వాట్ వినియోగం వల్ల మనుషులు, జంతువులు, పర్యావరణంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలు ఉన్నాయని పలు నివేదికలు సూచించాయి. ముఖ్యంగా ఇది మానవ శరీరంలోని నరాల వ్యవస్థ, శ్వాసకోశంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మార్కెట్లో ఈ గడ్డి మందు సులభంగా లభ్యమవుతుండటంతో రైతులు సరైన అవగాహన లేకుండా వినియోగిస్తున్నారని అధికారులు గుర్తించారు. కొంత నిర్లక్ష్యం ప్రాణాంతక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. వైద్య నిపుణుల ప్రకారం పారాక్వాట్ వల్ల ఊపిరితిత్తులకు తీవ్రమైన నష్టం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, దీర్ఘకాలంలో లంగ్ ఫైబ్రోసిస్ ప్రమాదం, నోటిలో గాయాలు, గొంతు మండడం, మింగడంలో




ఇబ్బంది, తలనొప్పి, బలహీనత వంటి సమస్యలు తలెత్తే అవకాశముందని తెలిపారు. చిన్న మోతాదు కూడా శరీరంలోకి వెళ్లినట్లయితే ప్రాణాపాయం కలిగించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇన్సెక్టిసైడ్స్ యాక్ట్--1968 ప్రకారం ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిషేధాన్ని ఉల్లంఘించి పారాక్వాట్‌ను అమ్మడం, నిల్వ చేయడం, వినియోగించడం వంటి చర్యలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. వ్యవసాయ శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఈ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయనున్నారు.

## జబర్దస్త్‌లో రాములపల్లి యువకుడు బిత్తిరి రాజు

**కమలాపూర్ ఏప్రిల్ 4 (నినాదం):** మండలంలోని కన్నూర్ పరిధిలోని రాములపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఆడెపు రాజు (బిత్తిరి రాజు క్రియేషన్స్) ప్రముఖ కామెడీ షో జబర్దస్త్ కు ఎంపిక కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఆడెపు రాజు, సంపత్ రాణి దంపతుల కుమారుడు రాజు ఎం.ఏ ఇంగ్లీష్ విద్యను పూర్తిచేసి సినిమాలపై ఉన్న ఆసక్తితో వినోద రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కరోనా సమయంలో బిత్తిరి రాజు క్రియేషన్స్ పేరుతో యూట్యూబ్ ఛానల్ ప్రారంభించారు. రాజు తనదైన శైలిలో పలు షార్ట్ ఫిలిమ్స్ రూపొందిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ముఖ్యంగా 70 ఏళ్ల వయస్సు ఉన్న తన నాయనమ్మ సూపర్ సురవ్వ తో కలిసి చేసిన వీడియోలు సోషల్ మీడియాలో విశేషఆదరణ పొందాయి. యూట్యూబ్ ,ఇన్‌స్టాగ్రామ్ వేదికలలో మిలియన్ల వ్యూస్ సంపాదించి, లక్షలాది అభిమానులను సంపాదించుకున్న రాజు కమెడీయన్ గా జబర్దస్త్



కు ఎంపిక కావడంతో రాజు తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజల గడపకు పోలీసు సేవలు

### జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 4(నినాదం)**

ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా, పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పోలీసు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్‌సైట్ FIR (On-Site FIR / Doorstep FIR)" విధానాన్ని అమలు చేస్తోందని తెలిపారు. బాధితులు హత్య, అత్యాచారం, దోపిడీ, చోరీ, కిడ్నాప్, మహిళలు, చిన్నారులపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ, ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్‌స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేదన్నారు. ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని అన్నారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. తద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని అన్నారు. ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, 'ఆన్‌సైట్ ఎఫ్ ఐ ఆర్' ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని, ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని, వనపర్తి జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ తెలిపారు

### 6 గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే...

## రాజీనామా చేస్తా



### అమలు చేయలేదని నిరూపిస్తే... సీఎం పదవికి రాజీనామా చేస్తావా? ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్



**జమ్మికుంట ఏప్రిల్ 4 (నినాదం)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు తెలంగాణలో అమలవుతున్నాయని చెప్పడం పచ్చి అబద్ధమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అబద్ధాలాడటంలో రేవంత్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 6 గ్యారంటీలు అమలు అయినట్లు నిరూపిస్తే నేను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని, హామీలు అమలు కావడం లేదని నేను నిరూపిస్తే ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలంటూ సవాల్ విసిరారు. ఇప్పుడు కేరళలో కూడా ఆరు గ్యారంటీలు తెలంగాణలో అమలు చేస్తున్నానని రేవంత్ రెడ్డి వచ్చి అబద్ధాలు ఆడుతున్నాడని నిజానికి సీఎం రేవంత్ రెడ్డి కేరళకు వెళ్ళింది మూటలు అప్పగించడానికి తప్ప చేసేది ఏమీ లేదు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వాళ్లకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలేదని ఉద్యోగులకు డిఏలు కూడా రావడం లేదని ఆరోపించారు. హుజురాబాద్ గడ్డపై నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సవాల్ విసురుతున్న. తెలంగాణలోనికి ఏ గ్రామానికి అయినా కేరళ మీడియాను తీసుకుని వెళ్లి నిరుద్యోగ భృతి విద్యా భరోసా కార్డు ఆసరా పెన్షన్ పెంపు కౌలు రైతులు రైతు కూలీలకు రైతు భరోసా ఇచ్చినట్లు రుజువు చేస్తే తాను రాజీనామాకు సిద్ధమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిరూపించుకోవలసిన బాధ్యత ముఖ్యమంత్రి పైన ఉందని ఎద్దేవా చేశారు. కేరళ ప్రజల తో పాటు ఇక్కడి మీడియా వాస్తవాలను తెలుసుకొని ప్రజలకు వివరించవలసిన అవసరం ఎంతైనా ఉందని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.ఇప్పుడు కేరళలో కూడా మళ్లీ 6 గ్యారంటీలను తెలంగాణలో అమలు చేస్తున్నామని రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలాడుతున్నారు. నిజానికి సీఎం రేవంత్ రెడ్డి కేరళకు వెళ్లింది మూటలు అప్పగించడానికే తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు.

## 9న హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం





**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 4 (నినాదం)**

మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఈనెల 9న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి వస్తున్నారని, వారి పర్యటన విజయవంతం చేయాలని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో హరీష్ రావు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డితో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకమైందని, ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రజాధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన ముందుకు తెచ్చారని, దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు 97రోజులుగా దీక్షలు చేస్తున్న పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ది తెలియజేస్తుందని అన్నారు.హరీష్ రావు పర్యటనతో రైతులకు ఖచ్చితంగా మేలు జరుగుతుందని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

**మరోసారి నిరంజన్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు: మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**

మరోసారి నిరంజన్ రెడ్డి గెలుపొందితే వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి మలుపులు తిరిగినట్టేనని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం అని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు.99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేసేముందు ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు, 420 హామీల గూర్చి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.9న హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు.కెసిఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషమని రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు

## శక్తివంతమైన దేవాలయం.. అపర భద్రాద్రి

### ఆధ్యాత్మిక కేంద్రంగా ఇల్లందకుంట

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**జమ్మికుంట, ఏప్రిల్ 4 (నినాదం)**

అతి పురాతనమైన ప్రాచుర్యం కలిగిన శక్తివంతమైన దేవాలయం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఉత్తర తెలంగాణ లోనే రెండవ అతిపెద్ద దేవాలయంగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పెద్ద రథోత్సవం కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్ద రథం పై కొలువుతీరిన సీతారామచంద్రస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వేద పండితులు శేషం వంశీధరాచార్యులు షాల్వా పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ శ్రీరాముడు అరణ్య వాస కాలంలో నడవడిన అతి ఆధ్యాత్మిక కేంద్రం ఇల్లందకుంట అని, కోరిన కోరికలు తీర్చే సీతారామచంద్రస్వామి దేవాలయం మన కరీంనగర్ జిల్లాలో ఉండడం అదృష్టం అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని భక్తుల విశ్వాసాలు కాపాడేందుకు ఈ దేవాలయాన్ని మరింతగా ఆధునికరిస్తామని అన్నారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన హనుమకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సతీష్ రెడ్డి తండ్రి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఎంపీ ఈటల రాజేందర్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు, మున్సిపల్ చైర్మన్ లు రెంటాల సుహాసిని, మొలుగు ప్రశాంత్ కుమార్ తోపాటు తదితరులు దర్శించుకున్నారు. ఉదయం నుండే భక్తులు భారీగా సీతారాములను దర్శించుకునేందుకు బారులు తీరారు. హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.





NINADAM CINEMA

## రష్మికకు మరోసారి అరుదైన అవకాశం

### తొలి సెలబ్రిటీగా ఘనత



**ప్రముఖ నటి రష్మికకు మరోసారి అరుదైన అవకాశం దక్కింది. క్రంచీరోల్ యానిమే అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొననున్నారు. ఈ పురస్కారాల వేడుకకు ఆమె ప్రెజెంటర్‌గా హాజరు కానుండడం ఇది రెండోసారి. తొలిసారిగా 2024లో హాజరయ్యారు. భారత్ నుంచి ఈ అవార్డుల వేడుకకు వెళ్లిన తొలి సినీ సెలబ్రిటీగా నిలిచారు. రెండు సార్లు ఈ ఛాన్స్ దక్కించుకున్న తొలి సెలబ్రిటీగానూ ఘనత సాధించారు. జపాన్ యానిమేటెడ్ మూవీస్, వెబ్‌సిరీస్‌లు.. వాటిలో సత్తా చాటిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు 'క్రంచీరోల్ యానిమే అవార్డులు' ఇస్తారు. 10వ ఎడిషన్ క్రంచీరోల్ యానిమే అవార్డుల ప్రదానోత్సవం మే 23న టోక్యోలో జరగనుంది. రష్మికతోపాటు పలువురు హాలీవుడ్ ప్రముఖులు పాల్గొననున్నారు. ప్రెజెంటర్లుగా వీరంతా వేదికపై విజేతల వివరాలు ప్రకటించి, వారికి అవార్డులు అందజేస్తారు. రష్మికకు జపాన్‌లోనూ అభిమానులున్న సంగతి తెలిసిందే. 'పుష్ప'లోని శ్రీవల్లి రోల్‌తో అక్కడా క్రేజ్ దక్కించుకున్నారు. ప్రస్తుతం 'రణబాలి'లో నటిస్తున్నారు. ఇందులో నటుడు, ఆమె భర్త విజయ్ దేవరకొండ హీరో. ఈ సినిమా సెప్టెంబరు 11న విడుదల కానుంది.**

## ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

### క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు



'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించబోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు.

## 10న విడుదలవుతున్న డెకాయిట్

### ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం



అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్ తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాలోంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు.



## రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే

### ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్



ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది.

## క్వీన్ సీక్వెల్‌కి సన్నాహాలు

పెళ్లికి రెండు రోజుల ముందే కాబోయే భర్త వదిలేస్తే.. ఒంటరిగా హనీమూన్‌కు వెళ్లిన రాణి పాత్రలో హీరోయిన్ కంగనా రనౌత్ నటించిన చిత్రం 'క్వీన్'. బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించిన ఈ సినిమాలో కంగనా నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. 2014లో వచ్చిన ఈ హిట్ చిత్రానికి తాజాగా సీక్వెల్ సన్నాహాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఇందులో కంగనా క్వీన్ పాత్రతో మరోసారి ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతుందట. దర్శకుడు వికాస్ బహల్ స్వయంగా నిర్మిస్తూ ఈ నెలాఖరులోగా 'క్వీన్ 2'ని సెట్స్ పైకి తీసుకెళ్లనున్నారని సమాచారం. "తొలి చిత్రంలోని నటులలో కంగనా మాత్రమే సీక్వెల్‌లో నటిస్తుంది. ఈ సినిమా 2014లో వచ్చిన హిట్ చిత్రానికి కొనసాగింపుగా ఉండదు. కానీ, అదే ఆత్మ విశ్వాసంతో కూడిన రాణి పాత్రకి సంబంధించిన వ్యక్తిత్వాన్ని ముందుకు తీసుకువెళ్తుంది. ఇందులో కంగనా మునుపటిలా చిన్న పట్టణానికి చెందిన అమ్మాయిలా కాకుండా ఓ సిటీ అమ్మాయిలా కనిపించనుంది. విలక్షణమైన నటనతో తెలివిని ప్రదర్శిస్తూ.. ఆమె క్వీన్ పాత్రని శక్తిమంతంగా తీర్చిదిద్దారు. కథ మలుపులో ఆమె వ్యక్తిత్వం, ధైర్యం ద్వారా జీవితంలో ఒడిదుడుకులను ఎలా జయిస్తుందనే నేపథ్యంతో ఈ చిత్రం రూపొందనుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787